నంబరు ప్లేటు లేకుంటే వాహనదారులపై కేసులు

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: వాహనాలకు రిజిస్ట్రేషన్, నంబర్ ప్లేట్ కచ్చితంగా ఉండాలని ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు అన్నారు. నంబర్ ప్లేటు లేకుండా వాహనాలు నడిపేవారిపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. నగరంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 55 ద్విచక్ర వాహనాలను శనివారం స్వాధీనపరచుకున్నారు. అనంతరం వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. నగరంలో ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్, దొంగతనాలు చేసే నిందితులు పోలీసులు, సీసీ కెమెరాల నుంచి తప్పించుకునేందుకు ద్విచక్ర వాహనాల నంబర్ ప్లేట్లను తొలగిస్తున్నారన్నారు. చోరీ చేసిన వాహనాలతో దొంగతనాలు, నేరాలకు పాల్పడుతున్నారని వివరించారు. నకిలీ పత్రాలు సృష్టించి తక్కువ ధరకు విక్రయిస్తారని, అందుకే వాహనాలు విక్రయిస్తే కచ్చితంగా రిజిస్ట్రేషన్ మార్చుకోవాలన్నారు. ట్రాఫిక్ సీఐ మోహన్‌బాబు, ఆర్ఐ సాంబశివరావు, ఎస్ఐలు రవి, సాగర్, రాము పాల్గొన్నారు.

పకడ్బందీగా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి: డీసీఓ

ఖమ్మం వ్యవసాయం: ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా సహకార అధికారి జి.గంగాధర్ అన్నారు. కలెక్టరేట్‌లో శనివారం జరిగిన సన్నాహక సమావేశంలో మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించి, ఖాళీ బస్తాలు, యంత్రాలను సమకూర్చాలని ప్రత్యేకాధికారులు, తహసీల్దార్లకు తెలియజేయాలన్నారు. వర్షాల దృష్ట్యా టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని, సన్నరకాలకు క్వింటాకు అదనంగా రూ.500 ఇస్తున్న విషయంపై విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర, రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు తదితర వివరాలు తెలియచేస్తూ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని సూచించారు. సోమవారం నుంచే కొనుగోళ్లు చేపట్టాలని గంగాధర్ ఆదేశించారు. సహాయ రిజిస్ట్రార్లు ఎండీ ఆసిఫ్ అన్వర్, టి.వెంకటేశ్వర్లు, ఎఫ్‌సీఐ సాంకేతిక సహాయకుడు రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డీసీఓ జి.గంగాధర్, వేదికపై సహాయ రిజిస్ట్రార్లు ఆసిఫ్ అన్వర్, వెంకటేశ్వర్లు తదితరులు

మారింది.. ధరణి ధోరణి..!



ఈటీవీ, ఖమ్మం: ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ధరణి దరఖాస్తుల పరిష్కార క్రతువు తుది దశకు చేరుకుంది. అనేక చిక్కుముళ్లు, భూసంబంధిత సమస్యలతో ధరణి పోర్టల్‌లో పేరుకుపోయిన అర్జీలపై కొన్నినెలలుగా ఉభయ జిల్లాల రెవెన్యూ యంత్రాంగం కుస్తీపడుతోంది. నాలుగు నెలల క్రితం చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌తో వేల సంఖ్యలో భూసమస్యలను పరిష్కరించింది. కొద్దిమొత్తంలో మిగిలిన అర్జీలనూ ముమ్మరంగా పరిశీలిస్తోంది. ఈనెలాఖరులోగా 100 శాతం దరఖాస్తులకు పరిష్కార మార్గం చూపాలని కలెక్టర్లు భావిస్తున్నారు.

చకచకా పరిష్కారం

ధరణి పోర్టల్‌ను అమల్లోకి తీసుకొచ్చాక రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో భూసమస్యలు సర్కారు దృష్టికి వచ్చాయి. వీటికి శాశ్వత పరిష్కారం చూపాలని రైతుల నుంచి అర్జీలను ప్రభుత్వం స్వీకరించింది. ఇందులో భాగంగా ఖమ్మం జిల్లాలో సుమారు 90వేలు, భద్రాద్రి జిల్లాలో 40వేల అర్జీలు అందాయి. 2022 నాటికి ఖమ్మం జిల్లాలో 40వేలు, భద్రాద్రి జిల్లాలో 15వేల దరఖాస్తులు పరిష్కారానికి నోచుకోలేదు. 2024 మే నాటికి ఖమ్మం జిల్లాలో 12వేలు, భద్రాద్రి జిల్లాలో 8,500 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ధరణి పోర్టల్ స్థానంలో 'భూమాత'ను తీసుకొస్తామని ప్రకటించింది. ఈలోగా 'ధరణి'లో పేరుకుపోయిన దరఖాస్తులకు 100 శాతం పరిష్కార మార్గం చూపాలని ఆదేశించింది. నాలుగు నెలల క్రితం రెవెన్యూ శాఖలో మండల, డివిజనల్, జిల్లా స్థాయి కార్యాలయాల వరకు అధికారులు ప్రత్యేక డ్రైవ్ చేపట్టారు. ప్రధానంగా టీఎం-33 మాడ్యుల్‌లో ఎక్కువ దరఖాస్తులు పేరుకుపోవటంతో దీనిపైనా ప్రత్యేకంగా దృష్టి సారించారు.

దీపావళి నాటికి ప్రక్రియ సమాప్తం

ప్రత్యేక డ్రైవ్ ద్వారా ఖమ్మం జిల్లాలో 10,500 దరఖాస్తులకు మోక్షం లభించగా మరో 1,500 అర్జీలు మాత్రమే పెండింగ్‌లో ఉన్నాయి. భద్రాద్రి జిల్లాలో 7,500 దరఖాస్తులకు పరిష్కారం చూపగా 1,000 అర్జీలు మిగిలాయి. వీటిలో తహసీల్దార్ల వద్ద కొన్ని, ఆర్డీఓల వద్ద ఇంకొన్ని, అదనపు కలెక్టర్, కలెక్టర్ల వద్ద మరి కొన్ని వివిధ దశల్లో ఉన్నాయి. దీపావళి నాటికి 'భూమాత' పోర్టల్ ఏర్పాటుకు సర్కారు కసరత్తు చేస్తున్న నేపథ్యంలో అప్పటిలోగా ధరణి దరఖాస్తులన్నింటినీ పరిష్కరించాలని రెవెన్యూ యంత్రాంగం భావిస్తోంది.

'ధరణి' పెండింగ్ దరఖాస్తులన్నింటికీ పరిష్కారం చూపేలా ప్రత్యేక డ్రైవ్ చేపట్టాం. ఖమ్మం జిల్లాలో 12వేల దరఖాస్తుల్లో 10,500 అర్జీలకు పరిష్కార మార్గం చూపాం. ఇప్పుడు రోజుకు 200 వరకు దరఖాస్తులను పరిష్కరిస్తున్నాం. దీపావళి నాటికి ఈ ప్రక్రియ పూర్తవుతుంది. – ముజమ్మిల్ ఖాన్, కలెక్టర్, ఖమ్మం



మాజీ మంత్రి రూ.లక్ష ఆర్థిక సాయం

ఖమ్మం కార్పొరేషన్: ఇటీవల రోడ్డు ప్రమాదంలో జామ మజీద్ ఇమామ్ అజీజ్ మృతిచెందారు. బాధిత కుటుంబానికి మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ రూ.లక్ష సాయమందించారు. ఖమ్మంలోని ఆయన కుటుంబ సభ్యులను శనివారం పరామర్శించారు.

ఆడిట్ సబ్ రిజిస్ట్రార్ విజయజ్యోతి బదిలీ

ఖమ్మం నగరం: ఖమ్మంలో మార్కెట్ వ్యాల్యూ, ఆడిట్ సబ్ రిజిస్ట్రార్ ఎ.విజయజ్యోతిని ఒ.డి.(ఆన్ డ్యూటీ) విధానంపై మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా ఉప్పల్ సబ్ రిజిస్ట్రార్‌గా బదిలీ చేస్తూ ప్రభుత్వ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్ శనివారం ఉత్తర్వులిచ్చారు. సత్తుపల్లి సబ్ రిజిస్ట్రార్ మోసెస్ భాస్కర్‌ను ఈనెల 16న ఉప్పల్‌కి ఓడీ విధానంలో బదిలీ చేసినా తాజాగా ఆయన్ను సత్తుపల్లిలోనే కొనసాగాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

డీఈఓ పరిశీలన

రఘునాథపాలెం: విద్యార్థుల ప్రగతికి ఉపాధ్యాయులు కృషిచేయాలని డీఈఓ సోమశేఖరశర్మ అన్నారు. రఘునాథపాలెం ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు. పదోతరగతి విద్యార్థుల విద్యా ప్రగతిని పరిశీలించి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు తమ పనితీరు మార్చుకోవాలన్నారు. అనంతరం తల్లిదండ్రులతో సమావేశమై పలు సూచనలు చేశారు. హెచ్ఎం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన

ఖానాపురం హవేలి: పట్టాలిచ్చిన పదేళ్లకు ఇళ్ల స్థలాలు చూపారని.. ఆనక ఆరేళ్లకు ఆ స్థలాలు గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద పోతున్నాయని ఖమ్మం ఆర్డీఓ కార్యాలయం వద్ద పలువురు లబ్ధిదారులు శనివారం నిరసన తెలిపారు. ఖమ్మం నగరంలోని పేదలకు 2009లో పోస్టు ద్వారా అప్పటి ప్రభుత్వం పట్టా కాగితాలిచ్చింది. 2018లో రఘునాథపాలెం సర్వే నంబరు-218లో 725 మందికి స్థలాలు చూపింది. సుమారు 250 మంది స్థలాలు నాగ్‌పూర్- అమరావతి గ్రీన్‌ఫీల్డ్ హైవే కింద పోతున్నాయని బాధితులు చెబుతున్నారు. తమకు న్యాయం చేయాలని ఆర్డీఓను కోరారు. ప్రస్తుతం ఈ అంశం కోర్టు పరిధిలో ఉందని, సర్వే చేసిన తర్వాత ఎవరి స్థలాలు పోతున్నాయో తెలుస్తుందని ఆర్డీఓ గణేశ్ హామీ ఇవ్వడంతో శాంతించారు.

ఆచార్య సాయిబాబాపై పాశవిక హింస: పౌర సమూహం

ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: దివ్యాంగుడు, అనారోగ్యంతో బాధపడుతున్న దిల్లీ విశ్వవిద్యాలయం ఆచార్యుడు సాయిబాబాను పాశవికంగా హింసించారని పలువురు వక్తలు ఆరోపించారు. అత్యున్నత న్యాయస్థానం నిర్దోశిగా విడుదల చేశాక చికిత్స పొందుతూ చనిపోవటం బాధాకరమన్నారు. ఖమ్మం ప్రత్యామ్నాయ పౌరసమూహం ఆధ్వర్యంలో జడ్పీ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన సాయిబాబా సంతాప సభలో మాట్లాడారు. డా.ఎం.ఎఫ్.గోపినాథ్, ఐ.వి.రమణారావు మాట్లాడుతూ ప్రభుత్వాలను ప్రశ్నిస్తే హింసిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సాయిబాబా విషయంలో కోర్టులు సరైన న్యాయం చేయలేకపోయాయన్నారు. దేశంలో మతోన్మాదం, కులోన్మాదం వెర్రితలలు వేస్తోందని దుయ్యబట్టారు. దేశంలో కమ్యూనిస్టులు, అంబేడ్కర్ వాదులు, మానవతావాదులు ఒకేతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. స్పర్శ భాస్కర్, రాజకీయ నాయకులు ఎర్ర శ్రీకాంత్, జితేందర్‌రెడ్డి, ఆవుల వెంకటేశ్వర్లు, మధు, వైద్యులు రవీంద్రనాథ్,డా.భారవి, డా.రహెనా పాల్గొన్నారు.


ఆచార్య సాయిబాబా చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న సీసీఐ బాధ్యులు, వామపక్ష పార్టీల నాయకులు

నేడు మంత్రి తుమ్మల పర్యటన

ఖమ్మం కమాన్‌బజార్: ఖమ్మం నియోజకవర్గంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పర్యటించనున్నారు. ఉదయం 11.30 గంటలకు శ్రీరాంనగర్ రోడ్డు నంబర్ 13లో సీసీ రహదారులకు శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4.30కు రఘునాథపాలెం మండలం శివాయిగూడెం, ఉదయ్‌నగర్, మంచుకొండలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తారు. అనంతరం ఎస్ఆర్ గార్డెన్‌లో గ్రానైట్ అసోసియేషన్ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరవుతారు.

కారు దగ్ధం

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో కారు దగ్ధమైన ఘటన ఖమ్మం నగరంలో శనివారం రాత్రి జరిగింది. నగరానికి చెందిన వల్లాల నరేశ్ ఓ చిట్‌ఫండ్ సంస్థలో పనిచేస్తున్నారు. కోర్టు సమీపంలో తన కారును నిలిపి బయటకు వెళ్లారు. కొద్దిసేపటికే కారులో నుంచి మంటలు రావడాన్ని గుర్తించిన స్థానికులు సమీపంలోని ఇతర వాహనాలను పక్కకు తొలగించి అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. సిబ్బంది వచ్చి మంటలను ఆర్పివేశారు. ఘటన సమయంలో కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. విద్యుత్తు షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు భావిస్తున్నారు. ఈ సందర్భంగా కాసేపు ట్రాఫిక్‌కు అంతరాయమేర్పడింది.

పిడుగుపాటుతో నలుగురికి అస్వస్థత

తిరుమలాయపాలెం, న్యూస్‌టుడే: పిడుగుపాటుకు నలుగురు మహిళలు అస్వస్థతకు గురైన ఘటన బచ్చోడుతండాలో శనివారం చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. బచ్చోడుతండాలో సాయంత్రం ఉరుములు మెరుపులతో కూడిన వర్షం కురిసింది. ఈ సమయంలో మిరప తోటలో కలుపుతీస్తున్న తల్లీకూతురు భూక్యా శారద, దేవితోపాటు ధారావత్ బీజా, సరోజ అనే మహిళలు దగ్గరలో ఉన్న ఓ చెట్టు కిందికి వెళ్లారు. చెట్టు సమీపంలో పిడుగు పడటంతో వారందరూ సొమ్మసిల్లి పడిపోయారు. వీరిని 108 వాహనంలో స్థానికులు ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వీరి పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు తెలిపినట్లు స్థానికులు వివరించారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి


చేపపిల్లలు విడుదల చేస్తున్న ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్, బొర్రా, పువ్వాళ్ల, జైపాల్, మత్స్యశాఖ అధికారి శివప్రసాద్

వైరా, న్యూస్‌టుడే: మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ అన్నారు. వైరా జలాశయంలో చేపపిల్లలను శనివారం విడుదల చేశారు. ఎంపీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సుమారు 850 జల వనరుల్లో 1.75 కోట్ల చేపపిల్లలను వదులుతున్నామన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుందని తెలిపారు. పుర ఛైర్మన్ సూతకాని జైపాల్,డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మార్క్‌ఫెడ్ మాజీ ఉపాధ్యక్షుడు బొర్రా రాజశేఖర్, మత్స్యశాఖ జిల్లా అధికారి జనగాం శివప్రసాద్, టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, పురపాలక వైస్ ఛైర్మన్ ముళ్లపాటి సీతరాములు, మత్స్య సొసైటీ అధ్యక్షుడు షేక్ రహీమ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి పాల్గొన్నారు.

☆ గీత కార్మికులకు కాటమయ్య కిట్లను వైరాలో ఎంపీ రఘురాంరెడ్డి, ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ పంపిణీ చేశారు. ఆబ్కారీ జిల్లా సూపరింటెండెంట్ జనార్దన్‌రెడ్డి, బీసీ సంక్షేమ శాఖ అధికారి జ్యోతి, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

DELHI PUBLIC SCHOOL

(An International standards)

The right mentor for IIT (JEE), Medical & Olympiad Exams

Post	Salary	Subjects	No. of Vacancies	Minimum Qualification
Faculty for IIT & Medical foundation	40K to 60K	Maths, Physics, Chemistry, Botany, Zoology	Each 2	PG with B.Ed, (5 to 10 years experience)
High School Teachers	25K to 35K	All Subjects	Each 2	PG with B.Ed (3 to 5 years experience)
PRO's	Salary + Incentives	PRO's interview date (26th & 27th October, 2024)	15	Any Degree
Accountant, DTP Operators, Office Staff, Wardens (M/F)	15K to 20 K	-	Each 2	Graduation (3 Years Experience)

SALARY IS NOT A CONSTRAINT FOR THE RIGHT CANDIDATE

WRITTEN TEST, DEMO AND INTERVIEW

for more details contact 96423 99994, 9640 192 192

Mail your Resume to : dpskhammam99@gmail.com

Delhi Public School, Mamata Road, Khammam

కళా ఉత్సవ్‌లో అలరించిన విద్యార్థులు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం నగరంలోని సైన్స్ మ్యూజియంలో శనివారం జిల్లాస్థాయి కళా ఉత్సవ్ నిర్వహించారు. 68 పాఠశాలల నుంచి 167 మంది విద్యార్థులు హాజరయ్యారు. వీరిలో 161 మంది బాలికలే కావటం విశేషం. గాత్ర సంగీతం, వాయిద్య సంగీతం, నృత్యం, చిత్రలేఖనం, నాటకాలు, ఏకపాత్రాభినయాలు, కథలు చెప్పటం లాంటి పోటీల్లో అలరించారు. 12 మంది బాలికలు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఏఎంఓ రవికుమార్, డీఎస్ఓ డి.జగదీశ్వర్ పర్యవేక్షించారు. న్యాయ నిర్ణేతలుగా పి.సీతారామ్, మనోరమ, లక్ష్మణరావు, జీవన్, సోమయ్య వ్యవహరించారు.


నాటిక ప్రదర్శిస్తున్న బాలికలు





(c) eenadu

ఉద్యోగ ఫలితాలు విడుదల

కొత్తగూడెం సింగరేణి, న్యూస్‌టుడే: సింగరేణిలో ఏడు విభాగాల్లో 327 ఉద్యోగాల భర్తీ కోసం నిర్వహించిన రాత పరీక్షల్లో ఎంపికైన అభ్యర్థుల జాబితాను సింగరేణి శనివారం ఎస్‌సీసీఎల్ మైన్స్ డాట్‌కామ్‌లో ఉంచింది. మేనేజ్‌మెంట్ ట్రైనీ(ఈ.అండ్.ఎం.), మేనేజ్‌మెంట్ ట్రైనీ(సిస్టమ్స్), మైనింగ్ ఇంజినీర్ ట్రైనీ, అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ(మెకానికల్), అసిస్టెంట్ ఫోర్‌మెన్ ట్రైనీ(ఎలక్ట్రికల్), ఫిట్టర్ ట్రైనీ, ఎలక్ట్రీషియన్ ట్రైనీ పోస్టులకు ఆగస్టు 6, 7వ తేదీల్లో రాత పరీక్షలను కంప్యూటర్ ఆధారితంగా నిర్వహించింది. అభ్యర్థుల ఎంపిక జాబితాను సింగరేణి యాజమాన్యం ప్రకటించింది.

ఇద్దరిని కాపాడిన గజ ఈతగాడు

భద్రాచలం పట్టణం: భద్రాచలం వద్ద గోదావరి నదిలో మునిగిపోతున్న ఇద్దరు భక్తులను గజ ఈతగాడు ప్రసాదు శనివారం కాపాడారు. స్నానానికి దిగిన వారు నది లోతు అంచనా వేయక మునిగిపోతుండగా వారిని ఆయన రక్షించారు. దీంతో వారు ఊపిరిపీల్చుకుని అక్కడి నుంచి వెళ్లిపోయారు. బాధితులకు సంబంధించిన సమాచారం తనకు తెలియదన్నారు.

తేజోవంతులు...

అన్నదమ్ములిద్దరూ ప్రభుత్వ ఇంజినీర్లే..

బోనకల్లు, న్యూస్‌టుడే

చాలా పేద కుటుంబంలో జన్మించిన ఆ అన్నదమ్ముల పేరు చివరన.. 'తేజ' అనే పదం వస్తుంది. పేరుకు తగ్గట్టు చదువుల్లో ఇద్దరూ తేజోవంతులే. ఆర్థికంగా లేకున్నా విద్య విలువ తెలుసుకుని కష్టపడి చదివారు.. చివరకు ఇద్దరూ ప్రభుత్వ ఇంజినీర్లుగా కొలువులు సాధించారు. వారే బోనకల్లు గ్రామానికి చెందిన చల్లా రవితేజ, చల్లా కృష్ణతేజలు.

బోనకల్లు గ్రామానికి చెందిన చల్లా శ్రీనివాసశర్మ, రమాదేవి దంపతులకు ఇద్దరు కుమారులు. శ్రీనివాసశర్మ చిన్న ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. రమాదేవి రూ.500తో విద్యా వాలంటీర్‌గా పనిచేసి వేడినీళ్లకు చన్నీళ్ల మాదిరిగా కుటుంబానికి తోడుగా నిలుస్తుండేవారు. కుమారులు రవితేజ, కృష్ణతేజ.. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు విద్యనభ్యసించారు. కుటుంబ ఆర్థిక పరిస్థితులు అర్థం చేసుకున్న వారు ఆదినుంచీ చదువుల్లో ముందుండేవారు. ఆటుపోట్లను అధిగమిస్తూ ఫీజు రీఎంబర్స్‌మెంట్ ద్వారా ఖమ్మంలోని ప్రైవేటు కళాశాలలో మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు.


రవి తేజ | కృష్ణ తేజ

★ పెద్ద కుమారుడు రవితేజ బీటెక్ అనంతరం ఎంటెక్ పూర్తి చేశారు. ఆరేళ్ల క్రితం టీఎస్‌పీఎస్సీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. జెన్‌కోలో ఏఈగా ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్నారు.

★ కృష్ణతేజ ఎంటెక్ పూర్తయిన అనంతరం నిట్‌లో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యలో పీహెచ్‌డీ చేస్తూనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్‌కు సిద్ధమయ్యారు. కొద్దికాలం క్రితం నీటిపారుదల శాఖలో ఏఈఈగా కొలువు దక్కించుకున్నారు. సెప్టెంబరు 24న ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుని సత్తుపల్లి నియోజకవర్గం బంజరలో పనిచేస్తున్నారు. పట్టుదల ఉంటే సాధించలేనిది ఉండదని సోదరులిద్దరూ నిరూపించారు. స్థానిక యువతకు స్ఫూర్తిదాయకంగా నిలవటమేకాదు స్థానికుల అభిమానానికి పాత్రులయ్యారు.

పురుగు మందు తాగి ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఆత్మహత్య


లకావత్ ముకుంద

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: పురుగుమందు తాగి అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఖమ్మం నగరంలో శనివారం రాత్రి వెలుగుచూసింది. ఖానాపురం హవేలి పోలీసుల కథనం ప్రకారం... ఖమ్మం నగరం శ్రీశ్రీ కూడలి సమీపంలోని ఓ బహుళ అంతస్తుల భవనంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ అటవీ శాఖలో సెక్షన్ ఆఫీసర్‌గా పని చేస్తున్న లకావత్ ముకుంద(50) కుటుంబం నివసిస్తోంది. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారు ఊరు వెళ్లడంతో ముకుంద ఒక్కరే ఇంట్లో ఉన్నారు. ఆయనకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో తన నివాసంలో పరిశీలించగా చనిపోయి కనిపించారు. గుర్తు తెలియని పురుగుమందు తాగినట్లు భావిస్తున్నారు. ఆయన బలవన్మరణానికి ఇంకా కారణాలు తెలియరాలేదు. అన్నం సేవాశ్రమం నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు బృందం ఆధ్వర్యంలో ముకుంద మృతదేహాన్ని సర్వజనాసుపత్రి శవాగారానికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

భర్త మృతి.. మనోవేదనతో భార్య..

ఖమ్మం నేరవిభాగం: భర్త మృతి చెందిన మనో వేదనతో ఎలుకల మందు తాగి మహిళ బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఖమ్మం రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ కథనం ప్రకారం... తల్లాడ మండలం వెంకటాపురానికి చెందిన సాలికల రామకృష్ణ, కృష్ణవేణి(33) దంపతులు ఖమ్మం నగరంలోని బ్యాంకు కాలనీలో ఓ బహుళ అంతస్తుల భవనంలో వాచ్‌మెన్‌గా ఉంటున్నారు. ఎనిమిది నెలల కిందట రామకృష్ణ స్నానాల గదిలో జారిపడి మృతి చెందారు. వారికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. నాటి నుంచి అక్కడే ఉంటున్న కృష్ణవేణి మనోవేదనతో ఎలుకల మందు తాగింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

ఉరేసుకుని మహిళ బలవన్మరణం

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో భర్త నుంచి విడిపోయి జీవిస్తున్న మహిళ ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఖమ్మం రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ కథనం ప్రకారం... పెనుబల్లి మండలం మొండికుంటకు చెందిన మద్దినేని సరస్వతి(32)కి తల్లాడకు చెందిన నరేశ్‌తో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ కలహాలతో రెండేళ్లుగా విడిపోయి ఏడేళ్ల కుమార్తెతో ఖమ్మం ఉపేంద్రయ్యనగర్‌లోని ఓ బహుళ అంతస్తుల భవనంలో నివాసం ఉంటోంది. బ్యూటీషియన్‌గా పని చేస్తున్న ఆమె కొన్ని రోజులుగా ముభావంగా ఉంటోందని చుట్టుపక్కలవారు తెలిపారు. ఈ క్రమంలో శనివారం ఉదయం నిద్ర లేచిన కుమార్తెకు తల్లి ఉరికి వేలాడుతూ కనిపించడంతో అమ్మమ్మకు వీడియో కాల్ చేసి రోదిస్తూ సమాచారం ఇచ్చింది. ఆపై స్టూల్ వేసుకుని తలుపు తెరచి బయటకు వచ్చిన ఆ చిన్నారి రోదిస్తూ పక్కన నివసించేవారికి చెప్పింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అన్నం సేవా బృందం ఆమె మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి శవాగారానికి తరలించారు. మృతురాలి తండ్రి నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

క్షణికావేశంలో యువకుడు..

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని యువకుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటనపై రఘునాథపాలెం పోలీసు స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ కథనం ప్రకారం... శివాయిగూడేనికి చెందిన గార్లపాటి కల్యాణ్(23) నగరంలోని ఓ ల్యాబ్‌లో పని చేస్తున్నారు. అతను ముదిగొండ మండలానికి చెందిన ఓ యువతిని ప్రేమించారు. ఈ విషయమై తల్లిదండ్రులు మందలించారు. ఈ క్రమంలో శుక్రవారం అతను ప్రేమించిన యువతితో చరవాణిలో వాదన జరిగింది. అనంతరం క్షణికావేశంలో అతను ఇంటిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. కేసు విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

ప్రాణం తీసిన చేపల వేట


వెంకటేశ్వరరావు

వేంసూరు: అమ్మపాలెంలో చేపల వేటకు వెళ్లిన పుచ్చా వెంకటేశ్వరరావు(34) అనే వ్యక్తి చెరువులో మునిగి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం.. పుచ్చా వెంకటేశ్వరరావు అనే యువకుడు మరికొందరితో కలిసి అమ్మపాలెం పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్తున్నాడు. ఈతరాని వెంకటేశ్వరరావు శుక్రవారం మధ్యాహ్నం చెరువులో లోతుగా ఉన్న ప్రాంతానికి వెళ్లి మునిగిపోయాడు. సహచరులు ఇది గమనించలేదు. చీకటిపడి ఇళ్లకు వచ్చిన తర్వాత వెంకటేశ్వరరావు రాలేదని గుర్తించారు. అతను చెరువులో మునిగిపోయి ఉంటాడని భావించి శనివారం ఉదయం పోలీసులు, తహసీల్దారు రాజుకు సమాచారం అందించారు. గజ ఈతగాళ్ల సాయంతో సాయంత్రం మృతదేహాన్ని వెలికితీశారు. పోస్టుమార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై వీరప్రసాద్ కేసు నమోదు చేశారు.

అండర్-14 టీటీ జట్లు

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: అండర్ 14 టేబుల్ టెన్నిస్ జట్లను శనివారం ఖమ్మం పటేల్ స్టేడియంలో ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలుర జట్టులో ఎస్.కె. సొహైల్ ఫజల్, జి.చార్విక్, కె. హితేష్, తరుణ్, హరి, సోమశేఖర్, ఎం.డి. అనాస్, బాలికల జట్టులో బి.సాయి శివానీ, ఎస్.కె. జవేరియా, డి.ఉజ్వల, టి.అక్షయ, పి.హర్షిత, షైనీ, రోజా ఉన్నారు. స్కూల్ గేమ్స్ సమాఖ్య సభ్యుల సమక్షంలో శిక్షకుడు సాంబమూర్తి ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు.

అంతర కళాశాలల క్రీడాపోటీలు షురూ

సుబేదారి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ కళాశాల మైదానంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర్ కళాశాలల క్రీడా పోటీలను శనివారం ప్రారంభించారు. క్రీడల వల్ల విద్యార్థుల మధ్య స్నేహభావం పెరుగుతుందన్నారు. కేయూ క్రీడా విభాగం సంచాలకుడు వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు వేళల్లో మార్పు

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: ఖమ్మం రైల్వేస్టేషన్ మీదుగా వెళ్లే సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు(సికింద్రాబాద్-గూడూరు) వేళల్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులు మార్పులు చేసినట్లు ఖమ్మం రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎండీ.జాఫర్ శనివారం తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి వేళలు మారుతాయని, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి రాకపోకలు సాగించాలని సూచించారు.

మారిన వేళలు ఇలా..

రైల్వేస్టేషన్	మారిన సమయం
ఖమ్మం	01:39
కొండపల్లి	03:25
విజయవాడ	03:35

గ్యాస్ లీకేజీ మంటలతో వ్యక్తికి గాయాలు

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: భద్రాచలంలోని కూనవరం రోడ్‌లో ఓ బిర్యానీ హోటల్‌లో గ్యాస్ లీకేజీతో ఏర్పడిన మంటలకు అక్కడ పనిచేస్తున్న ఖాన్ అనే వ్యక్తికి శనివారం గాయాలయ్యాయి. క్షతగాత్రుడిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పట్టణంలోని హోటళ్లలో భద్రతా లోపాలు ఉన్నాయి. అగ్నిమాపక శాఖ నిబంధనలను పాటించకపోవడంతో పలు ప్రమాదకర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. సంబంధిత అధికారులు దృష్టి సారించాల్సి ఉంది.

వైద్యమందక ఆరు నెలల పసికందు కన్నుమూత..!


పాప మృతదేహం

చర్ల, న్యూస్‌టుడే: చర్ల మండలం లెనిన్‌కాలనీకి చెందిన ఆరు నెలల పసిపాప సరైన వైద్యం అందక శనివారం మృతి చెందిందని తల్లిదండ్రులు మిచ్చా నాగరాజు, కృష్ణవేణి దంపతులు ఆరోపించారు. తమ బిడ్డకు శ్వాస సమస్యతో పాటు మూత్రం, మలం రాక ఇబ్బందులు పడుతుండగా చర్ల ప్రభుత్వ ఆసుపత్రికి శుక్రవారం అర్ధరాత్రి తీసుకెళ్లామన్నారు. అక్కడి ప్రాథమిక వైద్యం అందించి భద్రాచలం రిఫర్ చేశారని తెలిపారు. భద్రాచలం ఏరియా ఆసుపత్రికి శనివారం వేకువజామున 2 గంటలకు తీసుకెళ్లిన సమయంలో అక్కడ విధుల్లో డాక్టర్ లేరని.. గంట పాటు వేచి చూశామన్నారు. తమ బిడ్డను రక్షించుకునేందుకు ప్రైవేటు అంబులెన్సులో ప్రైవేటు ఆసుపత్రులకు తిప్పినా ఏఒక్క డాక్టర్ అందుబాటులో లేరన్నారు. ఓ ఆసుపత్రికి తీసుకెళ్లగా పల్స్ పడిపోయిందని చేర్చుకోలేదని, దీంతో తిరిగి మళ్లీ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లామని.. ఉదయం 8 గంటలకు పాప మృతి చెందిందని వారు వాపోయారు. సమయానికి ఏ ఒక్క డాక్టరయినా ఉండి ఉంటే తమ బిడ్డ బతికేదని తల్లిదండ్రులు విలపిస్తూ తెలిపారు.

★ ఈ ఘటనపై చర్ల వైద్యాధికారి డాక్టర్ సాయివర్ధన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తమ వద్దకు పాపను తెల్లవారుజామున ఒంటి గంట సమయంలో తీసుకొచ్చారని.. అప్పటికే పాప పరిస్థితి విషమంగా ఉండగా ప్రాథమిక వైద్యం అందించి అంబులెన్సులో భద్రాచలం రిఫర్ చేశామన్నారు. భద్రాచలం ప్రాంతీయ వైద్యశాల సూపరింటెండెంట్ డా. రామకృష్ణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా తెల్లవారుజామున 5 గంటల సమయంలో భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకొచ్చారని.. విధుల్లో ఉన్న వైద్యులు పరీక్షించి ఆక్సిజన్ పెట్టారని.. పాప పరిస్థితి విషమంగా ఉందని వివరించడంతో ప్రైవేటు ఆసుపత్రికి వెళతామని తీసుకెళ్లారని.. భద్రాచలంలో పలు చోట్ల తిరిగినా ఎవ్వరూ అందుబాటులో లేకపోవడంతో మళ్లీ ఆసుపత్రికి తీసుకువచ్చారని అప్పటికే పాప పరిస్థితి చేయి దాటిపోయిందని తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో అశ్వాపురం యువతి మృతి


సుజాత

అశ్వాపురం, న్యూస్‌టుడే: విజయవాడ వద్ద శుక్రవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో అశ్వాపురానికి చెందిన మైప సుజాత(30) అనే యువతి మృతి చెందింది. అశ్వాపురానికి చెందిన వీరయ్య, చిట్టెమ్మల కుమార్తె సుజాత. ఆమె భర్త భర్త పరశురాంతో కలిసి విజయవాడలో ఉంటున్నారు. ఆమె ఆసుపత్రికి వెళ్లి ఇంటికి తిరిగి వస్తుండగా ఓ లారీ ఢీకొట్టింది. ఆమెను వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని శనివారం రాత్రి కుటుంబసభ్యులు విజయవాడ నుంచి అశ్వాపురం తరలించారు.

టిప్పర్ మరమ్మతు ఖర్చులు చెల్లించండి

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ప్రమాదంలో దెబ్బతిన్న టిప్పర్ వాహనానికి మరమ్మతు ఖర్చులు రూ.1,37,000 చెల్లించాలని బీమా కంపెనీని ఆదేశిస్తూ ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తీర్పు చెప్పింది. కేసు వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన కిషోర్ తన టిప్పర్‌ను ఓ లిమిటెడ్ కంపెనీలో అద్దెకు నడిపిస్తున్నారు. 2023 సెప్టెంబరు 27న అది ప్రమాదానికి గురైంది. దాని మరమ్మతు ఖర్చులు చెల్లించాలని చోళా బీమా కంపెనీని ఆశ్రయించడంతో వారు పట్టించుకోలేదు. జిల్లా వినియోగదారుల కమిషన్‌లో కేసు దాఖలు చేయగా ఆ వాహనం నడిపిన డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగింది కాబట్టి క్లెయిమ్‌ను తిరస్కరించామని బీమా కంపెనీ వాదించింది. ఇరుపక్షాల వాదనలు విన్న ఛైర్‌పర్సన్ వి.లలిత, సభ్యురాలు ఎ.మాధవీలత బీమా కంపెనీ సేవా లోపాన్ని నిర్ధారించారు. మరమ్మతు ఖర్చులు రూ.1,37,000 లతోపాటు ఫిర్యాదుదారు మనోవేదన చెందినందుకు రూ.10 వేలు, కేసు ఖర్చుల కింద రూ.10 వేలు చెల్లించాలని ఆదేశించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ఈనాడు కథనానికి స్పందన

నేలకొండపల్లి, న్యూస్‌టుడే: 'దాతలు స్పందిస్తే ఆ ఊరిలో తొలి వైద్యుడు' శీర్షికన 'ఈనాడు'లో రెండు రోజుల క్రితం ప్రచురితమైన కథనానికి దాతల నుంచి స్పందన లభిస్తోంది. ఎంబీబీఎస్ సీటు సాధించిన నేలకొండపల్లి మండలం సుర్దేపల్లికి చెందిన శ్రీపతి ఆర్థిక పరిస్థితిపై ఆరా తీసి తోచిన సాయం అందిస్తున్నారు. శనివారం ఆంధ్రజ్యోతి మిక్కిలినేని రూ.20 వేలు, సీవీ కామేశ్వర్‌రావు రూ.20 వేలు, వాసిరెడ్డి హెల్త్‌కేర్ ఫౌండేషన్ రూ.5 వేలు, జెట్టి మాధురి రూ.2 వేలు, డి.లోకనాథ్‌రెడ్డి రూ.2251ను విద్యార్థి శ్రీపతి ఖాతాకు జమచేశారు. మొత్తంగా రూ.50 వేలు శనివారం అందాయి. స్పందించిన దాతలకు, 'ఈనాడు'కు విద్యార్థి శ్రీపతి ధన్యవాదాలు తెలిపారు. తన చదువుల కోసం అయ్యే ఖర్చు, తన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మరింత చేయూత కోసం వేచిచూస్తున్నారు.

17 కిలోల గంజాయి పట్టివేత

భద్రాచలం పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో తరలిస్తున్న 17 కిలోల ఎండు గంజాయిని శనివారం పట్టుకున్నట్లు భద్రాచలం ఎస్సై విజయలక్ష్మి తెలిపారు. జగదల్‌పూర్ నుంచి హైదరాబాద్ గంజాయి తరలిస్తున్న కర్ణాటకకు చెందిన ఎం.గణేశ్ అనే వ్యక్తిని విశ్వసనీయ సమాచారం మేరకు భద్రాచలం బస్టాండులో అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా గంజాయి దొరికిందన్నారు. అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

చికెన్ ధరలు
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

మావోయిస్టు ఏరియా కమిటీ, దళ సభ్యుల లొంగుబాటు


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ బి.రోహిత్‌రాజు

కొత్తగూడెం పట్టణం, న్యూస్‌టుడే: నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన ఇద్దరు ఏరియా కమిటీ సభ్యులు, ఓ దళ సభ్యుడు జిల్లా పోలీసులు, 141 ఏరియా బెటాలియన్ సీఆర్‌పీఎఫ్ అధికారుల ఎదుట లొంగిపోయినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి.రోహిత్‌రాజు తెలిపారు. ఎస్పీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. లొంగిపోయిన మావోయిస్టు పార్టీ సభ్యుల్లో పొడియం మంగు అలియాస్ దేవేందర్(26) ఏసీఎం తుమ్రేల్ గ్రామం, బీజాపూర్ జిల్లా, మడివి అడిమే అలియాస్ అనూష(23) ఏసీఎం, చర్ల మండలం, కొరకట్ పాడు గ్రామం, మరొకరు కుడం సోమల్(22) దళ సభ్యుడు ఆంధ్రప్రదేశ్ జిల్లా గొల్లగుప్ప గ్రామం ఉన్నట్లు తెలిపారు. ఈ ముగ్గురూ 2018-19లో నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీలో బీకేఎస్‌ఆర్ డివిజన్‌లో చర్ల ప్లటూన్‌లో సాయుధ దళ సభ్యులుగా చేరారు. అనంతరం మంగు, అడిమే ఇద్దరూ ఏరియా కమిటీ సభ్యులుగా ప్రమోషన్ పొందారు. ఇప్పటి వరకు వీరు నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ చర్ల ప్లటూన్‌లో పని చేశారు. ఒక్కొక్కరిపై రూ.4లక్షల రివార్డు ఉంది. జిల్లా పోలీసులు ఏర్పాటు చేసిన ఆపరేషన్ చేయూత ద్వారా కౌన్సెలింగ్ కార్యక్రమంలో హాజరైన కుటుంబ సభ్యులు మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న వారి కుటుంబ సభ్యులను బయటికి తీసుకురావటానికి ప్రయత్నాలు సాగుతున్నాయన్నారు. ఇందులో భాగంగానే జనజీవన స్రవంతిలో కలిసి సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకుని లొంగిపోతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం మావోయిస్టులకు మనుగడ లేదని, వారి సిద్ధాంతాలపై గిరిజనులు నమ్మకం పూర్తిగా కోల్పోయారని పేర్కొన్నారు. లొంగిపోయి సాధారణ జీవనం గడపాలనుకునే దళ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా, స్వయంగా పోలీసుల ఎదుట లొంగిపోవచ్చని వివరించారు. వారికి జీవనోపాధితో పాటు ప్రభుత్వం నుంచి రావాల్సిన అన్ని రకాల ప్రతి ఫలాలను అందించేందుకు పోలీస్ యంత్రాంగం తరపున కృషి చేస్తామని చెప్పారు. ఓఎస్డీ సాయిమనోహర్, సీఐ అశోక్ పాల్గొన్నారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tippers for Sale. 2015 & 2018 & 2023 also. RMC Plant, 3 Transit Mixers. Call/ WhatsApp: 8008344544.

BUSINESS SERVICES

FOR SALE

కిర్లోస్కర్ ఇండస్ట్రీస్ మోటార్ కాపర్ 740 RPM Trill రన్ మాత్రమే & ఇతర ఎలక్ట్రికల్ L యాంగ్యులర్ & యాంగ్యులర్ ట్రస్సులు & 8 టన్నుల GI 3 MM షీట్స్ అమ్మకం. రాజమండ్రి. ✆ 98668 21930 / 94914 55527.

EDUCATION

DISTANCE EDUCATION

రెగ్యులర్ & డిస్టెన్స్ గైడెన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D & B- ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc(నర్సింగ్), GNM. Ph: 8866977112, 339

FINANCIAL SERVICES

TVS క్రెడిట్ సర్వీసెస్ లి.లో యూజ్‌డ్ కార్స్, రిఫైనాన్స్ & బ్యాలెన్స్ ట్రాన్స్ఫర్ లోన్స్ అతి తక్కువ వడ్డీ రేటులో ఇవ్వబడును. అతి తక్కువ డాక్యుమెంటేషన్. సెల్: 91001 11717, 91009 88506.

ప్రకటన చిన్నదైనా స్పందన అతి వేగం ఈనాడు క్లాసిఫైడ్స్

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ B/W రూ. 435/- మాత్రమే (GST అదనం)

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు (TG No-1) Hyd వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 9160691122, 9515104450.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

ఖమ్మం సిటీ దగ్గరలో 7-8 KMS దూరంలో గజం Rs. 4000-6000 వరకు ప్లాట్స్ కలవు. మరియు 40 ల॥ నుంచి 60 ల॥ వరకు హౌసెస్ కలవు. సం॥ 8790524514.

FOR SALE
★ పల్లిపాడు నుండి లాలాపురంకు పోయే దారిలో 60 Ft రోడ్‌కు ఆనుకొని 8 ఎకరముల స్థలంలో నెలకు 2 కోట్ల టర్నోవర్ గల ఫ్యూకాన్ లైట్ వెయిట్ (Light Weight) బ్రిక్స్ ఫ్యాక్టరీ మంచి రన్నింగ్ కండీషన్‌లో గలది ఏకమొత్తంగా అమ్మకమునకు కలదు.
★ వైరా నుండి తల్లాడ పోయే మార్గంలో వైరాలో కృషి విజ్ఞాన కేంద్రం దగ్గరలో Highway Facing 1 ఎకరం North Facing ఉన్నది. (92x470) కొలతలతో అమ్మకమునకు కలదు.
★ ఖమ్మం జడ్పీ సెంటర్‌లో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 150 గజముల కమర్షియల్ Open Place పాత ఇంటి నెంబర్ కలది అమ్మకమునకు కలదు. ధర కోటి ముప్పయి ఐదు లక్షలు.
★ వైరా రోడ్ హైవేకు క్షేత్ర వెంచర్ స్టార్టింగ్ 55x100 North Facing 605 గజాలు హైవేకు ఆనుకొని ఉన్నది అమ్మకమునకు కలదు.
★ ధంసలాపురం దాటిన తర్వాత రామక్రిష్టాపురం మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 20 కుంటలు అమ్మకానికి కలదు.
Direct Parties Only Contact 9052040909, 7569703146

FLAT FOR SALE

ఖమ్మం, రాపర్తినగర్‌లో East 3 BHK 1672 SFT, West 2 BHK 1332 SFT గల గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్‌లు అమ్మకానికి కలవు. సెల్: 9490144185.

ఖమ్మం మామిళ్లగూడెంలో నిర్మాణంలో ఉన్న TG Rera Registered 2 BHK అపార్ట్‌మెంట్స్, East 1233, West 1375, East 2466 SFT 3 BHK 5th Floor అమ్మకానికి కలవు. Cell: 9494863853.

మమత హాస్పిటల్ నుంచి గొల్లగూడెం పోయే రూట్ అపార్ట్‌మెంట్లో ప్లాటు తూర్పు ఫేసింగ్ 1416 ఎస్.ఎఫ్.టి. కబోర్డ్స్, గ్రిల్స్, కార్ పార్కింగ్ అన్ని వసతులతో 63 లక్షలకే లభించును మాట్లాడుకోవచ్చు. 9885724050.

FLATS FOR SALE
పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఇంటికి వెళ్ళే దారిలో హైవే నుండి అతి దగ్గరలో కొత్తగా నిర్మించిన 2,000 Sft. కల్గిన East Facing మరియు 1,750 Sft. North Facing ఫ్లోర్‌కు 2 చొప్పున నిర్మించిన Luxury Top Class అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలిగినవి అమ్మకమునకు కలవు.
Contact: 9052040909

HOUSE FOR SALE

రాపర్తినగర్ 2 HP పెట్రోల్ బంక్ వెనకాల 32x56.3=200 చ॥గ॥లు G+1 తూర్పు న్యూ డీలక్స్ ఇల్లు with Lift Provision Total గా ఫుల్ Teak wood అమ్మకానికి కలదు. ధర: 1-60 cr only. 9440988031, 9440715349.

హైదరాబాద్, పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ సేల్, 4.5 ఎ॥ లగ్జరీ పార్క్, లక్షSFT లగ్జరీ ప్రీమియం క్లబ్ హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph. 9666685222.

ఖమ్మం, వరంగల్ క్రాస్ రోడ్, భారత్ పెట్రోల్ బంక్ వెనకాల నార్త్ ఈస్ట్ కార్నర్ మరియు ఈస్ట్ ఫేసింగ్ 206, 194 గజాలలో నూతనంగా నిర్మించబడుతున్న ఇండ్లు అమ్మకానికి కలవు. సెల్: 6301625575.

Newly Constructed House Padamara Face 30x66 1800 SFT (Slab aria) Yellandu Road, Vidyanagar, Khammam. 80 Lakhs, Cont: 7013968055.

PLOT FOR SALE

HUDA Plot Sale @ Vanasthalipuram- Self Finance Cly N/W 173 Sq.Yds. (35x44) 40 Ft. Road (Avl G.Permission for G+2. Ph: 9849433784.

ఖమ్మం నూతన కలెక్టరేట్ సమీపంలో వైరారోడ్ వద్ద 3 రోడ్ల క్రమంలో 1200 గజాల పంచాయతీ ప్లాట్ నేరుగా యజమానితో అమ్మబడును. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అద్భుత పెట్టుబడి. 8096614489.

అమరావతి రాజధానికి కేవలం 5KM దూరంలో CRDA LP నెంబర్‌తో అతి తక్కువ ధరలో ప్లాట్లు కలవు. Bank లోను కలదు. ✆ 8125755666.

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీ మిత్ర గ్రీన్ సిటీలో ప్లాట్లు కొనబడును, అమ్మబడును. నో బ్రోకర్స్. Ph: 9553973999 , 6303049720

దసరా ఆఫర్: ఫ్రీ రిజిస్ట్రేషన్, హైదరాబాద్‌లో HMDA & DTCP ప్రాజెక్ట్స్ అన్ని డెవలప్‌మెంట్స్, లోన్స్‌తో విజయవాడ, సాగర్, శ్రీశైలం హైవేలలో ప్లాట్లు. Ph: 9154102338

ఖమ్మం శ్రీరామ్‌హిల్స్ పక్కన శ్రీబృందావనం కాలనీలో LRS ఉన్న 240 చ.గ. (36X60) పడమర స్థలం అమ్మబడును. చ.గ. 24000. ఫోన్: 6302163269.

ఖమ్మం, వరంగల్ X రోడ్, నందనవనం వెంచర్‌లో గజం 14,500/- రూ॥లతో (Negotiable) 200 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సెల్: 9000504784.

ఖమ్మం, వరంగల్ X రోడ్, వెంపటి నగర్, ఇండియన్ ఆయిల్ బంక్ ప్రక్కన, మెయిన్ రోడ్డుకు 200 మీటర్ల దగ్గరలో గజం 18,000/- రూ॥లతో (Negotiable) 307 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సెల్: 9000504784.

ఖమ్మం, మారెమ్మతల్లి గుడిరోడ్, సాయి ఆదిత్య టౌన్‌షిప్‌లో గజం 14,500/- రూ॥లతో (Negotiable) 200 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సెల్: 9000504784.

ఇండోఖతార్ దారి ధర్మస్థలి ఫేజ్-I తనికెళ్ళ కలెక్టరేట్‌కు దగ్గరలో తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన తూర్పు ఫేస్ 222 గజాల ప్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 9121369769.

ఖమ్మం, వైరారోడ్ Opp. మహేంద్ర షోరూమ్ 2వ గేటు, 242 గజాలు, తూర్పు, పడమర రోడ్లు, గజం 38 వేలు. సెల్: 9951820091.

హైదరాబాద్ to విజయవాడ హైవేలో సూర్యాపేటకి 12 KM దూరంలో వెంచర్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. లిమిటెడ్‌గా మాత్రమే కలవు. గజం 7,000/-. Cont: 7702015232, 9640502060.

ఖమ్మం జిల్లా, టి.ఎన్.జి.ఓ. కాలనీ, వరంగల్ రోడ్డున ఉన్న ప్లాట్లు యందు 81 నంబరు కలిగిన పడమర ముఖము గల 175 చ॥గ॥ స్థలం అమ్మబడును. సెల్: 9908312020.

COMMERCIAL
Vijayawada Highway Facing Commercial Plots 3000 Sq.yds Near Kamineni Hospital, Narkatpally Town. Suitable for Hotels, Petrol Pumps & Future investment.
9618918917 / 9110575797

COMMERCIAL SPACE FOR SALE

Commercial Plots with compound wall for sale at Vijayawada NH 65 at Paritala and very close to ORR, contact: 9666857374

LEASE/ RENT

ఖమ్మం వైరా రోడ్డు (రోటరీనగర్) మెయిన్ రోడ్డులో గల శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపము లీజుకు/అద్దెకు ఇవ్వబడును. 1st ఫ్లోర్: 4,500, 2nd ఫ్లోర్: 4,500 కలిపి 9000 SFT (Schools, Colleges also welcome) Contact: 9848326074, 9703009444.

ఖమ్మం శ్రీరామ్‌హిల్స్ దగ్గర ధంసలాపురం బ్రిడ్జి సమీప కూడలిలో 1) 6000 (100x60) చ॥అ॥ షెడ్డు (30 అ॥ ఎత్తు), 2) 3150 (63x50) చ॥అ॥ షెడ్డు (20 అ॥ ఎత్తు), 3) 5476 (74x74) చ॥అ॥ షెడ్డు (24 అ॥ ఎత్తు), 4) 1400 (100x14) చ॥అ॥ షెడ్డు (11 అ॥ ఎత్తు), 5) 1400 (100x14) చ॥అ॥ షెడ్డు (11 అ॥ ఎత్తు) కలిగిన పుష్కలంగా నీరు, విద్యుత్, 2000 చ॥అ॥ వైశాల్యము కలిగిన విశాలమైన పార్కింగ్ సౌకర్యముతో ఏకమొత్తంగా కానీ విడివిడిగా కానీ వివిధ గోడౌన్స్‌కు, చిన్న తరహా పరిశ్రమలకు, కార్పొరేట్ లేదా కార్పొరేటేతర సంస్థలకు అనువైన అద్దెకు లేదా లీజు ఇవ్వబడును. వివరాలకు: 9848213691.

కావలెను: ఖమ్మం చుట్టుప్రక్కల 3-5 KM లోపు, తూర్పు/ పడమర దిక్కులు, రోడ్ వైపు (50 ft) కమర్షియల్ కొరకు స్థలం కావలెను. సంప్రదించండి: సతీష్, 7382462044.

PROPERTY FOR SALE

Industrial Property for Sale at IDA, Khammam 1050 Sq.Mts Land Including Shed, Office Room, Store Room, Workers Shed, Power 35HP. Cont: 7036245522.

TO LET

ఖమ్మం వైరారోడ్డు శ్రీశ్రీ సర్కిల్‌కు 100 గజాల దూరంలో క్రింద పార్కింగ్, పైన 4 అంతస్తులు మొత్తం 8 ఫ్లాట్స్ అన్ని 3 BHK గలవి, ఒక్కొక్కటి 1400 SFT & లిఫ్ట్ సౌకర్యంతో ఏకమొత్తంగా గానీ, విడివిడిగా గానీ అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9573047619.

ఖమ్మం శ్రీనగర్‌కాలనీలో రోడ్-6 మెయిన్‌రోడ్డు ఫేసింగ్ 3 బెడ్‌రూమ్స్ పోర్షన్ 1500 Sft కమర్షియల్ ఫ్యామిలీకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 7382664450.

COMMERCIAL

ఖమ్మం కవిరాజ్‌నగర్ తెలంగాణ ఏజెన్సీపైన 1500 Sft హాల్ 2 ఫ్లోర్స్ కమర్షియల్, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 7382664450.

JOBS

Labour required for stalls work training provide with stay & food salary 12k, salary will increase after training. Ph:7013215571

Urgent requirement for Sales Manager - Exp: 5 Years and Executives - Exp: 2 Years in Marketing and Sales to promote Educational products and services to schools. (preferably education). Location: Karimnagar, Nizamabad, warangal, Khammam and Hyderabad. Ph: 9177244424/ 9502842233 hr@scolaire.in

Req. Field Verification Executives, Freshers & Exp. Q: Inter/ Graduate 2 Wheeler & DL must, Vacancy in Hyd & Telangana all Areas. 7207301666, 7013669384, 8688958598.

US లో నానీగా వర్క్ చేయుటకు US Visa కలిగి, వెంటనే బయలుదేరుటకు సిద్ధముగా ఉన్న 55 సం॥ లోపు ఆడవారు కావలెను. ✆ 90308 24898.

హీరో షోరూమ్, ఖమ్మం నందు పనిచేయుటకు మేనేజర్ కావలెను. అ: ఏదైనా డిగ్రీ/ బి.టెక్/ MBA, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఆకర్షణీయమైన జీతం మరియు ఇన్సెంటివ్స్. ఇంటర్వ్యూ: ది: 21-10-2024 ఉ॥ 10 గం॥ల నుంచి, స్థలం: శ్రీశ్రీశ్రీ హీరో షోరూం, రాపర్తినగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రక్కన, బైపాస్‌రోడ్, ఖమ్మం. సం॥ 9949911636.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

ఖమ్మం నగరంలో ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు డిగ్రీ+కంప్యూటర్ అనుభవం ఉన్నM/F వారు కావలెను. Cell: 8121388055, 6304925737.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

WANTED Peadiatric ICU Sister, Salary 16 to 20k. Contact: 9908128626.

Wanted Trainer for Khammam Location with Maths Background Willing to Travel and Sales Executive for Suryapet Location for Viswam School Labs 18+Years leading Edutech Company. Freshers/ Experienced can apply. Any Graduation, Two Wheeler is must. Interested Call ✆ 9160023498.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో జిల్లా వ్యాప్తంగా కావలెను. టెలికాలర్స్, జీతం: 20వేలు, మార్కెటింగ్ మేనేజర్స్, జీతం: 40వేలు. సంప్ర: 7997492359, 9493157898.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ: 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. ✆ 7995984445.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబీకేర్ ఇంటి/ వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

నూతన Tata Life కొత్తగూడెంకి అడ్వైజర్లు/లీడర్లు కావాలి. కమిషన్ బేస్. ఉద్యోగులు, చిట్‌ఫండ్, రియల్ ఎస్టేట్, మార్కెటింగ్ వారు మాత్రమే సంప్ర. ఫుల్ టైం/పార్ట్ టైం 9032224561.

ఖమ్మం, ఇల్లెందు 'X' రోడ్, సమత నర్సింగ్ హోమ్ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: (9AM to 5PM), Cell: 6309889361.

ఫీల్డ్ సర్వీస్ టెక్నీషియన్ (డీజిల్ మెకానిక్) for Ashok Leyland జనరేటర్స్ అర్హత: డిప్లొమా/ ఐటిఐ/ బీటెక్ మెకానికల్. జెనెసిస్ పవరోనిక్స్ ఇండియా ప్రై.లి. ఫోన్: 9502186543, 9391008543

TATA AIA పనిచేయడానికి జీరో ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎటువంటి పెట్టుబడి లేకుండా అడ్వైజర్ మరియు లీడర్లు కావాలి. కమిషన్ బేస్. ఉద్యోగులు, చిట్‌ఫండ్, రియల్ ఎస్టేట్, మార్కెటింగ్ వారు సంప్రదించండి. P/F 8790031698.

ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్‌లో కంప్యూటర్ ఆపరేటర్స్, ల్యాబ్ టెక్నీషియన్, పేషంట్ కేర్, రికార్డు అసిస్టెంట్ కావలెను. Ph: 6309642649, 7396247557.

ఓల్డేజ్ హోమ్‌లో పనిచేయుటకు స్త్రీలు ఆయాలు, వంటమనిషి 24 గ, హోమ్‌లో ఉండి పనిచేయుటకు కావలెను. కొత్తపేట్, Hyd. 9177778621.

ఖమ్మంలోని ప్రముఖ మహిళా అడ్వకేట్ గారి వద్ద కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అభ్యర్థిని (F) కావలెను. సం॥ 9849121720.

RPS76 మార్కెటింగ్ చేయుటకు మండల మరియు గ్రామాల వారీగా అభ్యర్థులు కావలెను. నెలకు Rs. 10,000 నుండి 20,000/- జీతం ఇవ్వబడును. సం॥ 9912342452.

FACULTY/ TEACHERS

Urgently required to teach all subjects at Brainy Stars School at sahakaranager, Khammam call 9640372245

TOURS AND TRAVELS

9 రోజుల కుంభమేళ యాత్ర ప్రయాగలో స్నానం, & గయా, కాశీ, నైమిశారణ్యం, అయోధ్య 24-1-2025న రైలులో ప్రారంభం అన్ని సదుపాయలతో రూ. 18945/- R.V. రమణ, శ్రీయశోరాజ్ ట్రావెల్స్ సర్వీస్ వైజాగ్. (M) 7036937714.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008510764
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9652211356

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

సత్తుపల్లి

•సత్తుపల్లి •మధిర • వైరా

'చివరి గింజ వరకూ కొనుగోలు చేస్తాం'



కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రాందాస్‌నాయక్, సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి

ఏన్కూరు, న్యూస్‌టుడే: రైతులు పండించిన వరి ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. లచ్చగూడెంలో సహకార సంఘం ద్వారా ఏర్పాటుచేసిన కొనుగోలు కేంద్రాన్ని శనివారం ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ముందస్తుగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. సొసైటీ ఛైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, తహసీల్దార్ శేషగిరిరావు, ఎంపీడీవో రమేశ్, ఏవో నరసింహారావు, సీఈవో నాగలక్ష్మి పాల్గొన్నారు.

క్రైస్తవ సమాజాన్ని ఆదుకోవాలి

పెనుబల్లి, న్యూస్‌టుడే: ప్రభుత్వం క్రైస్తవ సమాజాన్ని ఆదుకోవాలని ఇండిపెండెంట్ క్రిస్టియన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు పి.ఎనోష్‌కుమార్ అన్నారు. కోంద్రుపాడులోని మిస్సా ప్రార్థన మందిరంలో శనివారం పాస్టర్ మేషక్ అధ్యక్షతన సేవకుల సహవాస కూడిక నిర్వహించారు. మండల నూతన కమిటీ అధ్యక్షుడిగా కోట దేవదానం, ఉపాధ్యక్షునిగా తాళ్ల విజయ్‌కుమార్, కార్యదర్శిగా చాట్ల నాగేశ్వరరావును ఎంపిక చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
సత్తుపల్లి : 93922 39905
మధిర : 98668 05652
వైరా : 76619 46938

సమస్య: స్థానిక ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో మున్సిపాలిటీ తాగునీటి పైపు లీకేజీ అవుతుంది. రోజూ పెద్దఎత్తున తాగునీరు వృథాగా పోతుంది.
- యాకోబు, పాఠశాల హెచ్‌ఎం

సమాధానం: వెంటనే పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం. కిరణ్, నీటిసరఫరా ఇన్‌ఛార్జ్
– సత్తుపల్లి, న్యూస్‌టుడే

బాలపేట ప్రధాన రహదారిలో నీరు నిలిచి ఉండడంతో రాకపోకలకు ఇబ్బంది కలుగుతోంది. - బ్రహ్మం, గ్రామస్థుడు
✔ పరిశీలించి సమస్యను పరిష్కరిస్తాం.
- కె.శ్రీదేవి, ఎంపీఓ
– తల్లాడ, న్యూస్‌టుడే

బొద్రాయి సెంటర్‌లో కొద్ది వర్షానికే రహదారిపై వర్షపు నీరు ఉండి తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. - కవికొండల వెంకట కృష్ణారావు, వందనం
✔ నీరు నిల్వకుండా సమస్య పరిష్కరిస్తాం. రామయ్య, ఎంపీడీఓ
– చింతకాని, న్యూస్‌టుడే

'అంకితభావంతో పనిచేయాలి'

తల్లాడ, న్యూస్‌టుడే: నూతన ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలో కొత్తగా విధుల్లో చేరిన 27మంది ఉపాధ్యాయులకు శనివారం బిల్లుపాడు ఉన్నత పాఠశాలలో ఎస్‌ఆర్‌లను అందించారు. రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు రాయల నరసింహారావు, జిల్లా కౌన్సిలర్ ఏడుకొండలు, కార్యదర్శి నున్నా శ్రీనివాసరావు, మండల అధ్యక్ష, కార్యదర్శులు ఉంగరాల వెంకటేశ్వర్లు, అద్దంకి గోపాలకృష్ణ, శర్మ తదితరులు పాల్గొన్నారు.



ఎస్‌ఆర్‌లను అందిస్తున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు యలమద్ది

మధిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలో నూతన ఉపాధ్యాయులుగా విధుల్లో చేరిన వారికి పీఆర్‌టీయూ నాయకులు ఎస్‌ఆర్‌లు, గుర్తింపు కార్డులు అందజేశారు. పీఆర్‌టీయూ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు ఆర్.బ్రహ్మారెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

కంటి వైద్య శిబిరం

పెనుబల్లి, న్యూస్‌టుడే: అడవిమల్లేలలోని శ్రీవేంకటేశ్వర స్వామి దేవస్థానం, ఖమ్మానికి చెందిన మమత వైద్యశాల సంయుక్తంగా శనివారం అడవిమల్లేలలోని రైతువేదికలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. పరిసర గ్రామాల బాధితులు పరీక్షలు చేయించుకున్నారు. 26మందికి శస్త్రచికిత్స అవసరమని గుర్తించిన నేత్ర వైద్యనిపుణులు ఖమ్మం మమత వైద్యశాలకు తరలించారు.

క్రీడమాల్..

పురపాలకాల్లో అస్తవ్యస్తంగా క్రీడా ప్రాంగణాలు



9వ వార్డు క్రీడా ప్రాంగణంలో పిచ్చిమొక్కలు

గత భారాస ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారులను ప్రోత్సహించేందుకు క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసింది. గ్రామీణ ప్రాంతాలతోపాటు మున్సిపాలిటీల్లోనూ ఆటలాడేందుకు అనువుగా మైదానాలను తీర్చిదిద్ది కావల్సిన ఆట సామగ్రి, ఇతర వసతులు సమకూర్చటం కార్యక్రమ ప్రధాన ఉద్దేశం. ఆలోచనల మంచిదే అయినా ఆచరణలో వైఫల్యం ప్రతిబంధకంగా మారింది. పూర్తిస్థాయి వసతులు, వనరులు సమకూర్చకపోవటం, నిర్వహణ విస్మరించటం, ప్రత్యేక నిధులు లేకపోవటం, ప్రభుత్వం మారిన తర్వాత వీటిని ఏ మాత్రం పట్టించుకోవడం తదితర కారణాలతో క్రీడా ప్రాంగణాలు ఉనికి కోల్పోయాయి. చాలాచోట్ల బోర్డులు మాత్రమే కనిపిస్తున్నాయి. సత్తుపల్లి, మధిర, వైరా నియోజకవర్గాల్లో ఏర్పాటుచేసిన క్రీడా ప్రాంగణాల పరిస్థితిపై బృంద కథనం.

– మధిర, సత్తుపల్లి, వైరా, న్యూస్‌టుడే

మధిర

ప్రాంగణాలు: 6
వినియోగంలో ఉన్నవి 3

★ మధిర పట్టణ పరిధిలో మొత్తం ఆరుచోట్ల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. ★ ఒక్కో ప్రాంగణానికి రూ.2 లక్షల నిధులు కేటాయించారు. కానీ సగం నిధులే విడుదలయ్యాయి. ప్రతిచోటా వాలీబాల్, షటిల్ కోర్టులతోపాటు, క్రీడా పరికరాలు సమకూర్చారు. ★ రెండో వార్డులో ఏర్పాటుచేసిన ప్రాంగణంలో కొద్దిపాటి వర్షాలకే నీరు చేరి పిచ్చిమొక్కలు మొలిచాయి. పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. ★ 9వ వార్డులో నిర్వహణ లోపించింది. పిచ్చిమొక్కలు దట్టంగా మొలిచాయి. పోలీస్ క్వార్టర్స్ ఆవరణలోనూ ఇదే పరిస్థితి. బోర్డును చూసి తప్ప గుర్తుపట్టరాకుండా పరిసరాలు తయారయ్యాయి. ★ పాఠశాల విద్యార్థులుండటంతో టీవీఎం స్కూల్, సీపీఎస్, మడుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రాంగణాలు పర్వాలేదనిపిస్తున్నాయి. ★ మున్సిపల్ ఏఈ నరేష్ రెడ్డిని వివరణ కోరగా ఆరు క్రీడా ప్రాంగణాలకు రూ.6,01,357ను బిల్లులు చెల్లించినట్లు తెలిపారు. పిచ్చిమొక్కలు వెంటనే బాగు చేసి వినియోగంలోకి తెస్తామన్నారు.



ఎన్టీఆర్‌నగర్‌లో కనుమరుగైన క్రీడా ప్రాంగణం

సత్తుపల్లి

ప్రాంగణాలు: 4
వినియోగంలో ఉన్నవి 0

● సత్తుపల్లి పురపాలక పరిధిలో నాలుగుచోట్ల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. అన్నిచోట్లా కలిపి దాదాపు రూ.3లక్షలతో వాలీబాల్, షటిల్ కోర్టులు అందుబాటులోకి తెచ్చారు. నెట్లు, వాలీబాల్, షటిల్ బ్యాట్లు తదితర క్రీడా సామగ్రి అందించారు. స్థానిక యువతకే వీటిని అప్పగించారు. ● ఎన్టీఆర్‌నగర్‌లో క్రీడా ప్రాంగణంలో ప్రస్తుతం సామాజిక గృహాన్ని నిర్మిస్తున్నారు. దీంతో మైదానం ఆనవాళ్లు కూడా లేవు. వాటర్ ట్యాంక్ సమీపంలో యువకులు ఆడుకుంటున్నారు. ● పోలీస్ స్టేషన్‌లో క్రీడా పరికరాలు కనుమరుగయ్యాయి. ● రాజీవ్‌నగర్‌లో క్రీడా సామగ్రి దెబ్బతినడం, పరిసరాలను శుభ్రం చేయకపోవడంతో వినియోగంలో లేకుండా పోయింది. ● జేవీఆర్ కళాశాలలోనూ ఇదే పరిస్థితి. ● కమిషనర్ ఎం.రవిబాబు మాట్లాడుతూ వెంటనే ప్రాంగణాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

వైరా

ప్రాంగణాలు: 4
వినియోగంలో ఉన్నవి 0

➡ వైరా మున్సిపాలిటీలో నాలుగు చోట్ల క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారు. సంతబజారులో పాత గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో, ప్రభుత్వ కళాశాల, రెవెన్యూ కార్యాలయం, రాజశేఖర్‌నగర్ సమీపంలో నిర్మించారు. ➡ సంతబజారు స్థలంలో మాత్రమే కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ కోర్టులు నిర్మించారు. ఇందుకోసం రూ.2 లక్షలు వెచ్చించారు. ఇక్కడా పరికరాలు పాడై క్రీడా ప్రాంగణం ఆనవాళ్లు మాయమయ్యాయి. ➡ రాజశేఖర్‌నగర్‌లో కేటాయించిన స్థలాన్ని ఇటీవల వంద పడకల ఆసుపత్రి నిర్మాణానికి అప్పగించారు. ➡ మిగిలిన మూడుచోట్లా కనీస ఏర్పాట్లు లేవు. బోర్డులు తగిలించి మిన్నకున్నారు. ➡ మున్సిపాలిటీలో క్రీడా ప్రాంగణాల నిర్వహణపై దృష్టి సారించి శుభ్రం చేయిస్తామని కమిషనర్ చింతా వేణు తెలిపారు. అవసరమైన వసతులు, నిధుల అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామన్నారు.



సంతబజారు క్రీడా ప్రాంగణంలో విరిగిపోయిన ఆట పరికరాలు

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ముదిగొండ, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం వాగులోకి దూసుకెళ్లిన ఘటనలో ఓ వ్యక్తి మృత్యువాత పడ్డాడు. ఈ ప్రమాదం వనంవారికిష్టాపురం సమీపంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన బుడుగు బాబు(37) బైక్‌పై చిరుమర్రి వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు వాహనం వాగులోకి దూసుకెళ్లింది. దీంతో బాబు అక్కడికక్కడే మృతిచెందాడు. పోలీసులకు ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

రాజకీయ నాయకులకు న్యూడ్ వీడియో కాల్స్

తల్లాడ, న్యూస్‌టుడే: ఓ రాజకీయ పార్టీకి చెందిన మండల నాయకులిద్దరికి శుక్రవారం అర్ధరాత్రి సమయంలో వేర్వేరుగా వీడియోకాల్స్ వచ్చాయి. గుర్తు తెలియని నంబర్ నుంచి వీడియోకాల్స్ రావటంతో సమాధానమిచ్చారు. తెరపై మహిళ నగ్నంగా కనిపించటంతో తేరుకొని కాల్ కట్ చేశారు. సదరు నంబర్ గురించి శోధించగా హిమాచల్‌ప్రదేశ్ నుంచి వచ్చినట్లు గుర్తించారు. తమను బ్లాక్‌మెయిల్ చేయాలనే ఉద్దేశంతో కొందరు ఈ పనికి పాల్పడి ఉంటారని విలేకరులకు తెలిపారు. తమకు ఫిర్యాదు అందలేదని పోలీసులు చెప్పారు.

పిడుగుపాటుతో ఉలికిపాటు

కల్లూరు, న్యూస్‌టుడే: యజ్ఞనారాయణపురం గ్రామ నడిబొడ్డున రామాలయం సమీపంలో శనివారం సాయంత్రం 5గంటల సమయంలో పెద్ద శబ్దంతో పిడుగు పడటంతో ప్రజలు ఉలిక్కిపడ్డారు. కొద్దిసేపటి తర్వాత తేరుకున్న గ్రామస్థులు ఘటనా స్థలికి చేరుకుని పరిశీలించగా ఘటనా స్థలిలో చిన్న గుంత ఉంది. ప్రాణ నష్టం లేకపోవటంతో ఊపిరి పీల్చుకొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

సత్తుపల్లి, న్యూస్‌టుడే: సత్తుపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మతుల నేపథ్యంలో ఆదివారం ఉదయం 8.30 నుంచి 11.30 గంటల వరకు జలగంనగర్, వేంసూరు రోడ్, ఎన్టీఆర్ నగర్, కృషి బైపాస్‌రోడ్డు, విద్యానగర్, వాణీ విద్యాలయం, కొత్తూరులోని పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం వాటిల్లుతుందని ఏఈ శరత్ తెలిపారు.

గిరిజన సమస్యల పరిష్కారానికి కృషి

వైరా, న్యూస్‌టుడే: గిరిజన సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ స్పష్టం చేశారు. తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో నవంబరు 5న ఖమ్మంలో జరగనున్న రాష్ట్రస్థాయి గిరిజన సమ్మేళనం గోడప్రతులను సంఘం రాష్ట్ర, జిల్లా ప్రధాన కార్యదర్శులు శ్రీరామ్‌నాయక్, భూక్యా వీరభద్రంతో కలిసి శనివారం వైరాలో ఆవిష్కరించారు. డీసీసీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, బాలాజీనాయక్, గన్యానాయక్, హరిచంద్ పాల్గొన్నారు.

'విద్యార్థులు ర్యాంకులు సాధించాలి'

ముదిగొండ, న్యూస్‌టుడే: విద్యార్థులు ఇంజినీరింగ్, వైద్యవిద్య ప్రవేశ పరీక్షల్లో మంచి ర్యాంకులు సాధించాలని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి రవిబాబు అన్నారు. ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలను శనివారం ఆయన సందర్శించారు. తరగతి గదుల్లో హాజరు శాతాన్ని పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రిన్సిపల్ వాసిరెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.

'ఖాళీలను భర్తీ చేయాలి': ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఖాళీగా ఉన్న అధ్యాపకుల పోస్టులను భర్తీ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పొనుకుల సుధాకర్ అన్నారు. ముదిగొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ సమావేశం నిర్వహించారు. కళాశాల నూతన కమిటీ అధ్యక్ష, కార్యదర్శులుగా చరణ్, మధునాయక్‌ను ఎన్నుకున్నారు.

ఆలయాన్ని సందర్శించిన ఏసీ

కారేపల్లి, న్యూస్‌టుడే: ఉసిరికాయలపల్లి శ్రీకోటమైసమ్మతల్లి ఆలయాన్ని దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ సునీత దంపతులు శనివారం సందర్శించారు. అమ్మవారిని దర్శించుకున్న అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులను సిబ్బంది సత్కరించారు. పగడాల మోహన్‌కృష్ణ, సాయి పాల్గొన్నారు.

ధూళిపాటికి నివాళి

మధిర గ్రామీణం, న్యూస్‌టుడే: రాయపట్నం గ్రామానికి చెందిన ధూళిపాటి వీరయ్యచౌదరి మాతృమూర్తి మహాలక్ష్మీ ప్రథమ వర్ధంతి శనివారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి తిరువూరు మాజీ శాసనసభ్యులు నల్లగట్ల స్వామిదాస్, జడ్పీ మాజీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, భారాస నాయకులు మొండితోక జయాకర్, మాజీ ఏఎంసీ ఛైర్మన్ రంగిశెట్టి కోటేశ్వరరావు, రాఘవరావు, మాజీ ఏఎంసీ ఛైర్మన్ రంగి హన్మంతరావు నివాళి అర్పించారు.

'పేదరికాన్ని పట్టించుకోని పాలకులు'

పెనుబల్లి, న్యూస్‌టుడే: దేశంలో పేదరికం, నిరుద్యోగం అధిక ధరలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి అన్నారు. లంకపల్లిలో పార్టీ మండల మహాసభ నిర్వహించారు. సీనియర్ నాయకుడు మామిళ్ల వెంకటేశ్వర్లు జెండావిష్కరించారు. పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, కల్యాణం వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ★ సీపీఎం మండల కార్యదర్శిగా రెండోసారి గాయం తిరుపతిరావును ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.

కమిషనర్‌గా బాధ్యతల స్వీకరణ



మధిర, న్యూస్‌టుడే: మధిర మున్సిపల్ కమిషనర్‌గా **సంపత్‌కుమార్** శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఖమ్మం కార్పొరేషన్ నుంచి బదిలీపై వచ్చిన ఆయన బాధ్యతల స్వీకరణ అనంతరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ లతను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై సమీక్ష

వైరా, న్యూస్‌టుడే: స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఎల్‌ఆర్‌ఎస్ దరఖాస్తులపై శనివారం సమీక్ష నిర్వహించారు. డీటీసీపీవో ప్రసాద్, కమిషనర్ వేణు సమీక్ష చేపట్టారు. రూ.వెయ్యి రుసుంతో 3516 మంది దరఖాస్తు చేసుకోగా 1086 దరఖాస్తులను పరిశీలించి రుసుం చెల్లించాలని కోరామన్నారు. టీపీబీవో ఇటికాల భాస్కర్, ఆర్ఐ శ్రీకాంత్, ఏఈవో వెంకటరామ్ పాల్గొన్నారు.

వైరా డీఈకి సన్మానం

మధిర గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యుత్ శాఖ వైరా డీఈగా బాధ్యతలు స్వీకరించిన బండి శ్రీనివాసరావును శనివారం సిరిపురం రైతు వేదికలో సన్మానించారు. సాధారణ బదిలీల్లో భాగంగా నిర్మల్ వెళ్లి మళ్లీ వైరా డీఈగా బాధ్యతలు స్వీకరించటం అభినందనీయమన్నారు. ఏడీ అనురాధ, పట్టణ ఏఈ అనిల్‌కుమార్, గోవర్థన్, చెరుకుపల్లి శ్రీధర్ పాల్గొన్నారు.

ఉపాధి సామాజిక తనిఖీలు ప్రారంభం

వేంసూరు: ఉపాధి హామీ పథకం సామాజిక తనిఖీ నివేదికలకు సంబంధించి శనివారం గ్రామసభలు ప్రారంభమయ్యాయి. మండలంలో 26 పంచాయతీల్లో 19 నుంచి 24 వరకు గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఏపీవో కోటేశ్వరరావు తెలిపారు. 24న బహిరంగ వేదిక (ఓపెన్ ఫోరం) ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

ఉత్సాహంగా ప్రతిభా పాటవ పోటీలు



కాకర్లపల్లి జడ్పీఎస్ఎస్‌లో విజేతలైన విద్యార్థులతో ఎంఈఓ ఎన్.రాజేశ్వరరావు



ప్రభుత్వ బాలికోన్నత పాఠశాలలో బహుమతులందిస్తున్న హెచ్‌ఎం నాగేశ్వరరావు

పాఠశాలల్లో 'ఈనాడు' ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్రతిభా పాటవ పోటీలకు స్పందన లభించింది. 'ఇంటర్నెట్ వినియోగంతో లాభనష్టాలు, విద్యార్థులపై సోషల్ మీడియా ప్రభావం' అంశాలపై కాకర్లపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 8వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన బి.జశ్విత, కె.ధనదుర్గ, ఎస్‌కె.సున్‌హేరాలకు ఎంఈఓ ఎన్.రాజేశ్వరరావు బహుమతులందించారు. సత్తుపల్లిలోని బాలికోన్నత పాఠశాలలో పై అంశాలపై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఎస్.లక్ష్మీపూజిత, ఎస్‌కె.హసీనా, జి.ఉమశ్రీలు నిలిచారు. హెచ్‌ఎం నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు బహుమతులందించారు. – సత్తుపల్లి, న్యూస్‌టుడే

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం: ఎంపీ



కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేస్తున్న ఎంపీ, ఎమ్మెల్యే

సత్తుపల్లి, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని 100 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షక కవచం కిట్లను శనివారం ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఆబ్కారీ జిల్లా అధికారి నాగేంద్రరెడ్డి, బీసీ వెల్ఫేర్ జిల్లా అధికారిణి జ్యోతిలతో కలిసి పంపిణీ చేశారు. 216 మందికి రూ.61.26 లక్షల విలువైన సీఎం సహాయ నిధి చెక్కులను అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి ప్రత్యే పరిశోధన చేయించి రూ.13వేల విలువైన కిట్‌ను గీతకార్మికులకు అందించారన్నారు. ఎమ్మెల్యే రాగమయి మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రమాదం తర్వాత పరిహారం ఇచ్చే బదులు రక్షక కిట్లను అందిస్తున్నామన్నారు. డాక్టర్ మట్టా దయానంద్, ఆర్డీఓ రాజేంద్రగౌడ్, తహసీల్దార్ యోగీశ్వరరావు, సీఐ కిరణ్, కమిషనర్ ఎం.రవిబాబు, ఏఎంసీ ఛైర్మన్లు దోమ ఆనంద్ బాబు, బాగం నీరజ, బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరావు, గాదె చెన్నారావు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం: నియోజకవర్గానికి చెందిన 21మంది విద్యార్థులు నీట్ పరీక్షలో ప్రతిభచాటి ఎంబీబీఎస్‌లో సీట్లు సాధించడంతో శనివారం స్థానిక క్యాంపు కార్యాలయంలో ఆషా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సత్కరించారు. సంస్థ బాధ్యులు ఎమ్మెల్యే మట్టా రాగమయి, డాక్టర్ దయానంద్ దంపతులు, ఎంపీ రామసహాయం రఘురాంరెడ్డి ఒక్కో విద్యార్థికి రూ.5వేల చొప్పున ప్రోత్సాహకాలందజేశారు.

దుర్గాదేవి శోభాయాత్ర



శోభాయాత్రను ప్రారంభించి మాట్లాడుతున్న జడ్పీ మాజీ ఛైర్మన్ కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు

బోనకల్లు, న్యూస్‌టుడే: నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోనకల్లులోని గిరిజన కాలనీలో అమ్మవారి శోభాయాత్ర శనివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు బాణోతు కొండా ఆధ్వర్యంలో ఉత్సవాలు నిర్వహించారు. శోభాయాత్రను మాజీ జడ్పీ ఛైర్మన్ లింగాల కమల్‌రాజు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు ప్రారంభించారు. డూప్ హీరోల డ్యాన్స్‌లు, మహిళ కోలాటాలు, మ్యాజిక్ షోలు, గిరిజనుల సంప్రదాయ నృత్యాలతో మొత్తంగా 300మంది కళాకారులతో శోభాయాత్ర సాగింది. యాత్రలో సుమారు 3వేలకు పైగా జనం పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

సత్తుపల్లి: స్థానిక రాజీవ్‌నగర్‌లోని శ్రీవిజయదుర్గ అయ్యప్పస్వామి ఆలయ వార్షికోత్సవం శనివారం వైభవంగా నిర్వహించారు. మధ్యాహ్నం మాలధారులకు అన్న సంతర్పణ (భిక్ష) ఏర్పాటు చేశారు. రాత్రి మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు.

జమలాపురంలో భక్తుల పూజలు

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని శనివారం పర్వదినాన భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. శ్రీవారికి తెల్లవారుజామున అర్చకులు పంచామృతాలతో సర్వాంగాభిషేకం నిర్వహించగా, శ్రీవారు, అమ్మవార్లకు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నపూర్ణ భవన్‌లో అన్నదానం అందించారు. ఆలయ ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, పర్యవేక్షకురాలు కె.విజయకుమారి, ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాస్ శర్మ పాల్గొన్నారు.

శివాలయానికి కల్యాణ మండపం వితరణ

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: ఎర్రుపాలెంలోని శివాలయానికి దాత గాదె గోపి టేకుతో తయారు చేయించిన కల్యాణ మండపాన్ని శనివారం వితరణ చేశారు. అర్చకుడు గోపాలకృష్ణశర్మ, గ్రామస్థుల ఆధ్వర్యంలో దీన్ని అందించారు. దాతను గ్రామస్థులు అభినందించారు.



దాత వితరణ చేసిన కల్యాణ మండపం

'ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి'



సమావేశంలో మాట్లాడుతున్న చావా రవికుమార్

కొణిజర్ల, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావా రవికుమార్ డిమాండ్ చేశారు. తనికెళ్లలో మైనార్టీ, జ్యోతిబాపులె గురుకుల విద్యాలయాలను శనివారం సందర్శించారు. వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ నియోజకవర్గ శాసనమండలి ఓట్లు నమోదు చేసుకోవాలని ఉపాధ్యాయులను కోరారు. ఉపాధ్యాయుల ఐదేళ్లుగా విద్యారంగ, ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డిని యూటీఎఫ్ తిరిగి బలపరుస్తుందని తెలిపారు. సంఘం జిల్లా కార్యదర్శి షేక్ రంజాన్, నాయకులు లివింగ్‌స్టన్, ప్రసాద్, వీరస్వామి పాల్గొన్నారు.

'మాదిగలను మోసగిస్తున్న ప్రభుత్వం'



సమావేశంలో మాట్లాడుతున్న కూరపాటి సునీల్

మధిర, న్యూస్‌టుడే: ఎస్సీల వర్గీకరణ విషయంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం మాదిగలను మోసం చేస్తోందని, వర్గీకరణ చేయకుండానే ఉద్యోగ నియామకాలు చేపట్టడం దారుణమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కూరపాటి సునీల్ మాదిగ విమర్శించారు. శనివారం స్థానికంగా నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ 25న కృష్ణమాదిగ ఖమ్మం నగరానికి వస్తున్నారని, మాదిగల ధర్మయుద్ధ ఉమ్మడి జిల్లా సభకు హాజరుకావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఎంఎస్‌పీ జిల్లా ఉపాధ్యక్షుడు కనకపుడి శ్రీను మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఊటుకూరి రత్నాకర్ మాదిగ, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు మాదిగ పాల్గొన్నారు.

తాగునీటి శుద్ధజల యంత్రం వితరణ



మాట్లాడుతున్న దాత విజయశ్రీ

ఎర్రుపాలెం, న్యూస్‌టుడే: మామునూరు ఉన్నత పాఠశాలకు రూ.1.5 లక్షల విలువైన తాగునీటి శుద్ధ జల యంత్రాన్ని జి.విజయశ్రీ అందించారు. దాత చేతుల మీదుగా శనివారం యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమెను గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. ప్రధానోపాధ్యాయుడు శ్యాంబాబు, పాఠశాల కమిటీ అధ్యక్షురాలు సత్యవతి, మాజీ ప్రజాప్రతినిధులు వి.సుధాకర్‌రెడ్డి, బి.నరసింహారావు, ఎం.మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్..: వైరా, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో మిట్టపల్లి లక్ష్మీకి కుట్టు మిషన్‌ను అందించారు. వర్తక సంఘం అధ్యక్షుడు వనమా విశ్వేశ్వరరావు, సంఘం అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్, కె.సుబ్బారావు, కె.రమణ, డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, మిట్టపల్లి సత్యం, మిట్టపల్లి నాగి, నూకల ప్రసాద్, వాసు పాల్గొన్నారు.

వీల్‌ఛైర్ అందజేత: గొల్లెనపాడుకు చెందిన దివ్యాంగురాలు కంచర్ల నాగేంద్రమ్మకు గ్రేట్ విజన్ క్లబ్ ఆధ్వర్యంలో కౌన్సిలర్ లగడపాటి లక్ష్మీరాజ్యం చేయూతతో శనివారం వీల్‌ఛైర్ అందించారు.

పెనుబల్లి, న్యూస్‌టుడే: ఇటీవల వరదల సమయంలో వీఎం బంజర్‌కు చెందిన తూరపాటి అబ్బాస్వామి కోళ్లఫాంలో కోడిపిల్లలు మృతి చెందాయి. ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10వేలు శనివారం బాధితుడికి అందించారు.

ఇల్లు కోల్పోయిన బాధితునికి.. : కల్లూరు, న్యూస్‌టుడే: అంబేడ్కర్ నగర్‌లో ఈ నెల 2న విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు కోల్పోయిన జ్ఞానేష్‌కు రూ.25 వేలు, నూతన వస్త్రాలను కల్లూరు పట్టణ ఆర్యవైశ్యులు అందించారు. శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు పసుమర్తి చందరరావు, గుర్రం వెంకటేశ్వరరావు, పసుమర్తి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రాత పుస్తకాలు..: కల్లూరు, న్యూస్‌టుడే: కల్లూరు పట్టణ పరిధిలోని ప్రభుత్వ జడ్పీహెచ్‌ఎస్ బాలికల, ఎంపీపీఎస్ పాఠశాలల్లో శనివారం రూ.1.75 లక్షల రాత పుస్తకాలను తోపుడు బండి ఫౌండేషన్ అధ్యక్షుడు సాధిక్‌అలీ వితరణ చేశారు. తరగతుల వారీగా అవసరాలను బట్టి విద్యార్థులకు పుస్తకాలందించామన్నారు. కాంప్లెక్స్ హెచ్‌ఎం పద్మ, ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం ఎం.నాగపద్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తోపుడుబండి ఫౌండేషన్ అధ్యక్షులు సాధిక్‌అలీ

కొనసాగుతున్న ఆర్థిక సాయాలు

సత్తుపల్లి, న్యూస్‌టుడే: వైద్య విద్యార్థి రాజిని శివభార్గవికి మానవతావాదులు తమవంతు అండగా నిలుస్తున్నారు. ఎమ్మెల్యే మట్టా రాగమయి, దయానంద్ దంపతులు శనివారం రూ.5వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. అదేవిధంగా నెల్లూరుకు చెందిన శ్రీకాంత్ రూ.2వేలు ఫోన్‌పే ద్వారా చెల్లించారు. మొత్తంగా సదరు విద్యార్థినికి రూ.3,56,500 సమకూరాయి.

శ్రద్ధాంజలి



మంచితనానికి మారుపేరుగా నిలిచి, కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించిన కీ.శే. బొగ్గుల కృష్ణారెడ్డి గారి ఆకస్మిక మరణానికి చింతిస్తూ... వారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...

కీ.శే. బొగ్గుల కృష్ణారెడ్డి గారు
మరణం: ది.07-10-2024

భార్య: బొగ్గుల రమాదేవి

సోదరులు: బొగ్గుల శ్రీనివాసరెడ్డి, బొగ్గుల వెంకటనర్సిరెడ్డి

కుమారుడు: సాత్విక్‌రెడ్డి
కుమార్తె: శ్రీహర్షితరెడ్డి

పెద్దకర్మ: ది.21-10-2024 సోమవారం రోజున తల్లాడ (మం), నారాయణపురం గ్రామంలోని మా స్వగృహం నందు జరుగును. కావున తెలియపరచడమైనది.
కార్డు అందనివారు దీనినే కార్డుగా భావించగలరు.

ఖమ్మం

• ఖమ్మం • పాలేరు

నిందితుడి చిత్రం విడుదల



నగరంలో పలు రకాల దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి చిత్రాన్ని ఖమ్మం ఒకటో పట్టణ ఇన్‌స్పెక్టర్ ఉదయ్‌కుమార్ శనివారం విడుదల చేశారు. వివరాలు తెలిస్తే 87126 59106, 87126 59105కు సమాచారం ఇవ్వాలని కోరారు.
– ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే

ఆరు లేఅవుట్లకు ఆమోదం

ఖమ్మం కార్పొరేషన్, న్యూస్‌టుడే: సుడా పరిధిలో ఆరు లేఅవుట్లకు ఆమోదం తెలుపుతూ సమావేశం ఆమోదం తెలిపింది. నగర పాలక సంస్థ కార్యాలయంలో శనివారం నిర్వహించిన లేఅవుట్ కమిటీ సమావేశంలో 18 దరఖాస్తులను పరిశీలించారు. మిగిలిన ఎన్ఓసీలు వచ్చాక పరిశీలిద్దామని సుడా వైస్ ఛైర్మన్, కమిషనర్ అభిషేక్ అగస్త్య తెలిపారు.

పనులు కొనసాగించాలి

గాంధీచౌక్: శుక్రవారపేటలో నిలిచిపోయిన మసీదు పనులను కొనసాగించాలని పలువురు నిరసన వ్యక్తం చేశారు. మసీదుకు వచ్చిన విరాళాల్లో అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

జిరాక్స్ యంత్రం వితరణ

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: రఘునాథపాలెం ప్రాథమిక పాఠశాల తల్లిదండ్రుల సమావేశం శనివారం జరిగింది. విప్పర్ల వాసు పాఠశాలకు అవసరమైన రూ.20 వేల విలువైన జిరాక్స్ యంత్రాన్ని వితరణగా అందజేశారు.

ఖమ్మం అర్బన్, న్యూస్‌టుడే: దంసలాపురం కొత్తకాలనీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులను 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు చేతుల మీదుగా శనివారం అందజేశారు. అనంతరం వ్యజన్ ఫైనాన్స్ ఆధ్వర్యంలో ఉన్నత్ కిచెన్ ప్రారంభించారు.

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: పాత మున్సిపల్ కార్యాలయం సమీపంలో వారం రోజులుగా ఇద్దరు పిల్లలతో తిరుగుతున్న మహిళను షీ కమిటీ బృందం శనివారం చేరదీసింది. మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బంది సహకారంతో సఖి మహిళా మండలితో మాట్లాడి వరంగల్‌కు పంపించారు.

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: కోయచలకలో నిర్మించ తలపెట్టిన వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయానికి భక్తుల విరాళాలు అందజేసినట్లు నిర్మాణ కమిటీ తెలిపింది. రేగులచలక చెందిన కాంపాటి రామచంద్రయ్య రూ.20 వేలు, ఇటుక బట్టీ యజమానులు రామకృష్ణ, వీరకృష్ణ రూ.45 వేల విలువైన ఇటుకలు ఇచ్చారన్నారు. తిరుపతిరెడ్డి రూ.30 వేల ఇటుకలు, మాడేపల్లి రంగాచారి దంపతులు రూ.10,016, గుంటి నాగయ్య రూ.5,016, ఉసురు సీతారామయ్య కుటుంబం రూ.5,116 విరాళంగా అందజేశారని తెలిపారు.

వ్యాసం రాసి.. బహుమతి గెలిచి..



విజేతలతో గోర్కీ పాఠశాల ప్రిన్సిపల్ రాజన్, ఉపాధ్యాయులు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని గోర్కీ పబ్లిక్ స్కూల్, త్రివేణి స్కూల్‌లలో శనివారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'ఇంటర్నెట్ వినియోగం లాభ నష్టాలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అనే అంశాలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో సృజనాత్మకతను నిరూపించుకున్నారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన గోర్కీ విద్యార్థులు కె.సహస్రరెడ్డి, ఎ.మేఘన, పి.శ్రీహర్షలకు పాఠశాల ప్రిన్సిపల్ రాజన్ బహుమతులు అందజేశారు.

☛ త్రివేణి పాఠశాలలో పోటీల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన జి.సాయికీర్తన, బి.హరిచందన, కె.ప్రణీతలకు పాఠశాల ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్ బహుమతులు అందజేశారు.



విజేతలతో త్రివేణి ప్రిన్సిపల్ పి.రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు

సత్తా చాటిన చిన్నారులు



విజేతలతో ఇందిరానగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల, ఉపాధ్యాయులు

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: 'ఈనాడు' ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఇందిరానగర్‌లో శనివారం ప్రతిభాపాటవ పోటీలు నిర్వహించారు. 'ఇంటర్నెట్ వినియోగం లాభ నష్టాలు, విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం' అనే అంశాలపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో సృజనాత్మకత చాటారు. ఇందిరానగర్ పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన ఎ.కౌషిక్, ఎం.ఉదయశ్రీ, ఎస్‌కె.రషీద్‌బాబాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మంజుల బహుమతులు అందజేశారు.

☛ ఎన్ఎస్‌సీ కాలనీ ఉన్నత పాఠశాలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన పి.వర్షిత, జి.ఉమామహేశ్, పి.అనుప్రియలకు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ బహుమతులు అందజేశారు.



విజేతలతో ఎన్ఎస్‌సీ కాలనీ పాఠశాల హెచ్ఎం రాజేంద్రప్రసాద్, ఉపాధ్యాయులు

సీటీ స్కాన్, టిఫా సేవలు పునరుద్ధరించాలి

ఖమ్మం వైద్యవిభాగం, న్యూస్‌టుడే: ఖమ్మం సర్వజనాసుపత్రిలో పేద, మధ్య తరగతి ప్రజలకు సేవలందించే సీటీ స్కాన్, టిఫా సేవలను పునరుద్ధరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్ కోరారు. ఖమ్మం సర్వజనాసుపత్రిలో సీపీఎం రెండో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్.కిరణ్‌కుమార్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. విక్రమ్ మాట్లాడుతూ.. కొద్ది రోజులుగా సీటీ స్కాన్ సేవలు నిలిచిపోవడంతో రోగులతో పాటు ప్రమాదాల్లో గాయపడిన క్షతగాత్రులు, పక్షవాత బాధితులు, అత్యవసర పరిస్థితుల్లో వచ్చే వారు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రెండో పట్టణ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, నాయకులు పాల్గొన్నారు.

సీపీకి ఫిర్యాదు

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: తమ ఆరాధకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీస్ కమిషనర్ సునీల్‌దత్‌కు ఓ వర్గం ప్రతినిధులు శనివారం విజ్ఞప్తి చేశారు.



మాదిగలను నమ్మించి మోసగించిన ముఖ్యమంత్రి: ఆనందరావు



సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు మాదిగ

కూసుమంచి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ అమలు చేయడంలో తెలంగాణ రాష్ట్రం మొదటి వరుసలో ఉంటుందని హామీనిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాదిగలను మోసగిస్తూ ఉపాధ్యాయ నియామకాలు చేపట్టారని ఎమ్మార్పీఎస్ జాతీయ కమిటీ సభ్యుడు వంగూరి ఆనందరావు మాదిగ ఆరోపించారు. కూసుమంచిలో శనివారం జరిగిన పాలేరు డివిజన్ స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. నియామకాల విషయంలో ముఖ్యమంత్రి వ్యవహరించిన తీరు ఆయన చిత్తశుద్ధిని నిరూపిస్తోందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే ఎస్సీ వర్గీకరణ జీఓను అమలు చేయాలనే డిమాండ్‌తో ఈనెల 25న ఖమ్మంలో మాదిగ ధర్మయుద్ధ పోరాటం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ వస్తారని తెలిపారు. రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి పగిడికత్తుల ఈదయ్య, బాధ్యులు బాలస్వామి, వెంకన్న, నాగభూషణం, పి. వెంకన్న, వెంకటేశ్వర్లు పలువురు బాధ్యులు పాల్గొన్నారు.

25న సదస్సు: ఖానాపురం హవేలి, న్యూస్‌టుడే: 25న టీఎన్జీఓ వేడుకల మందిరంలో మంద కృష్ణ పాల్గొనే సదస్సును జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కోరారు. అంజయ్య, వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

ఒరిగిన విద్యుత్తు స్తంభాలను సరిచేసిన సిబ్బంది

ఈనాడు కథనానికి స్పందన



స్తంభాలను సరి చేస్తున్న సిబ్బంది

కూసుమంచి, న్యూస్‌టుడే: భారీ వర్షం.. గాలి దుమారంతో ఒరిగిన విద్యుత్తు స్తంభాలను సిబ్బంది శనివారం సరి చేశారు. జీళ్లచెర్వు విద్యుత్తు కేంద్రానికి విద్యుత్తును సరఫరా చేసే రెండు లైన్ల స్తంభాలు ఇటీవల వర్షాలు, గాలిదుమారం సందర్భంగా ఒరిగిపోయి ప్రమాదకరంగా మారాయి. 'ఒరిగిన స్తంభం.. ప్రమాదానికి సంకేతం' శీర్షికన 'ఈనాడు' దినపత్రికలో శనివారం కథనం ప్రచురితమైన విషయం తెలిసిందే. కథనానికి స్పందించిన కూసుమంచి ఏడీఈ కోక్యానాయక్ మండలంలోని వివిధ గ్రామాల సిబ్బందిని పంపి తాళ్లతో విద్యుత్తు స్తంభాలను లాగించి సరి చేయించారు. కొంతమేరకు స్తంభాలు నిటారుగా అయినప్పటికీ పంట కోతల అనంతరం పూర్తిస్థాయిలో సరి చేస్తామని ఏడీఈ చెప్పారు.

మహీంద్రా కారు, బజాజ్ బైక్ విడుదల

ఖమ్మం సాంస్కృతికం, న్యూస్‌టుడే: మహీంద్రా తన థార్ రాక్స్ నూతన మోడల్ కారు, బజాజ్ సీఎన్‌జీ ద్విచక్ర వాహనం ఫ్రీడమ్‌ను అధీకృత డీలర్ వెంకటరమణ ఆటోమొబైల్స్ ఖమ్మం మార్కెట్‌లోకి విడుదల చేసింది. వీవీసీ గార్డెన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నగరపాలక కమిషనర్ అభిషేక్ అగస్త్య, వీవీసీ సంస్థల అధినేత వంకాయలపాటి రాజేంద్రప్రసాద్ వీటిని ఆవిష్కరించారు. కేటీఎం సరికొత్త డ్యూక్-200 సీసీ ద్విచక్ర వాహనాన్ని రెండో పట్టణ సీఐ బాలకృష్ణ ఆవిష్కరించారు. వీవీసీ సంస్థల ఛైర్‌పర్సన్ ద్రౌపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.



కారును ఆవిష్కరిస్తున్న అభిషేక్ అగస్త్య, రాజేంద్రప్రసాద్

ఉద్యోగులకు అండగా టీఎన్జీఓ సంఘం



ఎన్నికైన కమిటీ సభ్యులను అభినందిస్తున్న టీఎన్జీఓ సంఘం నేతలు శ్రీనివాస్, జైపాల్, దుర్గాప్రసాద్

ఖమ్మం నగరం, న్యూస్‌టుడే: ఉద్యోగులకు అండగా నిలుస్తామని టీఎన్జీఓ సంఘం నేతలు అన్నారు. కలెక్టరేట్‌లోని సర్వే ల్యాండ్ రికార్డ్స్ కార్యాలయం యూనిట్ సంఘం నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికైన మురళీమోహన్, సతీశ్‌రెడ్డి, ఉపేందర్, కిరణ్‌కుమార్, ఉషారాణి, నాగేశ్వరరావు తదితరులను అభినందించారు. టీఎన్జీఓ సంఘం నేతలు కొణిదెన శ్రీనివాసరావు, గుంటుపల్లి శ్రీనివాస్, జైపాల్, దుర్గాప్రసాద్, బాలకృష్ణ, ప్రకాశ్, రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఎంపీ, ఎమ్మెల్యేలను కలిసిన నేతలు: నవంబరు 3న తెలంగాణ ఉద్యోగ ఐకాస ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సకల ఉద్యోగుల ఆత్మీయ సమ్మేళనానికి హాజరు కావాలని ఎంపీ రఘురాంరెడ్డి, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్‌ను టీఎన్జీఓ సంఘం నేతలు ఆహ్వానించారు.

'యూజీసీ నిబంధనలు పాటించాలి'

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రతి డిగ్రీ కళాశాల యూజీసీ నిబంధనలు పాటించాలని ఖమ్మం ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మొహమ్మద్ జాకీరుల్లా అన్నారు. కళాశాలలో శనివారం ఐక్యూఏసీ-కామర్స్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో 'గవర్నెన్స్ ఆఫ్ అటానమీ' అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో మాట్లాడారు. వైస్ ప్రిన్సిపల్ ఏఎల్ఎన్ శాస్త్రి, ఐక్యూఏసీ సమన్వయకర్త రమా సత్యవతి తదితరులు పాల్గొన్నారు.











(c) eenadu

రైలు నుంచి జారిపడి ఒకరి మృతి


గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: పందిళ్లపల్లి-ఖమ్మం రైల్వేస్టేషన్ల మధ్య రైలు నుంచి జారిపడి ఓ వ్యక్తి మృత్యువాత పడిన ఘటన శనివారం ఉదయం చోటుచేసుకుంది. ఖమ్మం ప్రభుత్వ రైల్వే పోలీస్‌స్టేషన్(జీఆర్పీ) ఎస్సై పి.భాస్కర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని సుగ్గలవారి తోట సమీపంలో రైలు నుంచి ప్రమాదవశాత్తు ఓ గుర్తు తెలియని వ్యక్తి(40) జారి పడిపోయి అక్కడికక్కడే మరణించాడు. లోకో పైలట్ ఇచ్చిన సమాచారం మేరకు జీఆర్పీ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. అన్నం సేవా ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు, సభ్యుల సహకారంతో మృతదేహాన్ని సర్వజనాసుపత్రికి తరలించారు. మృతుడి వ్యక్తిగత వివరాలేమీ లభ్యం కాలేదని, ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై భాస్కర్‌రావు తెలిపారు. మృతుడి వివరాలెవరికైనా తెలిస్తే ఖమ్మం జీఆర్పీ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని కోరారు.

సాంకేతికతకు ప్రాధాన్యమివ్వాలి

ఖమ్మం కమాన్‌బజార్, న్యూస్‌టుడే: వైద్య రంగంలో సాంకేతికతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిషియన్ ఛైర్మన్ జి.నర్సింహాచార్ పేర్కొన్నారు. మమత కళాశాలలో రెండు రోజుల అసోసియేషన్ జాతీయ సదస్సు శనివారం ప్రారంభమైంది. నిర్వహణ కమిటీ బాధ్యులు ఎం.పవన్‌కుమార్, కె.శివరామకృష్ణ, రమేశ్, శ్రీకాంత్, అనుదీప్, పలు జిల్లాలకు చెందిన వైద్య నిపుణులు పాల్గొన్నారు.

స్ఫూర్తి తేజాలు

అన్నదమ్ములిద్దరూ ప్రభుత్వ ఇంజినీర్లే..


రవి తేజ | కృష్ణ తేజ

బోనకల్లు, న్యూస్‌టుడే: పేద కుటుంబంలో జన్మించిన అన్నదమ్ములు పేరు వేరు.. 'తేజ' అనే పదం ఒకటే. పేరుకు తగ్గట్టు చదువుల్లో ఇద్దరూ తేజోవంతులే. విద్య విలువ తెలుసుకుని కష్టపడి చదివారు.. చివరకు ప్రభుత్వ ఇంజినీర్లుగా కొలువులు సాధించారు బోనకల్లుకు చెందిన చల్లా రవితేజ, చల్లా కృష్ణతేజలు. చల్లా శ్రీనివాసశర్మ, రమాదేవి కుమారులు వీరు. తండ్రి ప్రింటింగ్ ప్రెస్ నిర్వహిస్తుండగా రమాదేవి విద్యా వాలంటీర్‌గా పని చేస్తున్నారు. పిల్లలిద్దరు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు చదివారు. ఆది నుంచీ చదువుల్లో ముందుండేవారు. ఫీజు రీఎంబర్స్‌మెంట్‌తో ఖమ్మంలోని ప్రైవేటు కళాశాలలో మెకానికల్ విభాగంలో ఇంజినీరింగ్ పూర్తి చేశారు.

★ రవితేజ ఎంటెక్ చేసి ఆరేళ్ల క్రితం టీఎస్‌పీఎస్సీ పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. జెన్‌కోలో ఏఈగా ఉద్యోగం సంపాదించి ప్రస్తుతం భద్రాద్రి పవర్ ప్లాంట్‌లో పని చేస్తున్నారు.

★ కృష్ణతేజ ఎంటెక్ అనంతరం నిట్‌లో మెకానికల్ ఇంజినీరింగ్‌లో పీహెచ్‌డీ చేస్తూనే తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నోటిఫికేషన్‌కు సిద్ధమయ్యారు. కొద్దికాలం క్రితం నీటిపారుదల శాఖలో ఏఈఈగా కొలువు దక్కించుకున్నారు. సెప్టెంబరు 24న ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకుని సత్తుపల్లి నియోజకవర్గం బంజరలో పనిచేస్తున్నారు.

266 ఉపాధి పనులు గుర్తించాలి: అదనపు డీఆర్‌డీవో


సమావేశంలో మాట్లాడుతున్న శిరీష

కూసుమంచి, న్యూస్‌టుడే: మండలంలో 2025-26 సంవత్సరానికి 3.31 లక్షల పనిదినాలుండేలా 266 ఉపాధి హామీ పనులను గుర్తించాలని అదనపు డీఆర్‌డీవో శిరీష సూచించారు. మండల సమాఖ్య కార్యాలయంలో శనివారం ఉపాధి సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ ఏడాది డిసెంబరు 30 వరకు పనులను గుర్తించాలని సూచించారు. ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, ఏపీడీ శ్రీదేవి, ఈసీ కరుణ, టీఏలు, ఎఫ్ఏలు పాల్గొన్నారు.

అండర్-14 టీటీ జట్లు

ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: అండర్ 14 టేబుల్ టెన్నిస్ జట్లను శనివారం ఖమ్మం పటేల్ స్టేడియంలో ఎంపిక చేశారు. రాష్ట్రస్థాయి పోటీలో పాల్గొనే ఉమ్మడి ఖమ్మం జిల్లా బాలుర జట్టులో ఎస్.కె. సొహైల్ ఫజల్, జి.చార్విక్, కె. హితేష్, తరుణ్, హరి, సోమశేఖర్, ఎం.డి. అనాస్, బాలికల జట్టులో బి.సాయి శివానీ, ఎస్.కె. జవేరియ, డి.ఉజ్వల, టి.అక్షయ, పి.హర్షిత, షైనీ, రోజా ఉన్నారు. స్కూల్ గేమ్స్ సమాఖ్య సభ్యుల సమక్షంలో శిక్షకుడు సాంబమూర్తి ఎంపికల ప్రక్రియను పూర్తి చేశారు.

అంతర కళాశాలల క్రీడాపోటీలు షురూ

సుబేదారి, న్యూస్‌టుడే: విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమని కేయూ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి అన్నారు. హనుమకొండ సుబేదారి ఆర్ట్స్ కళాశాల మైదానంలో కాకతీయ విశ్వవిద్యాలయం పరిధిలోని అంతర్ కళాశాలల క్రీడా పోటీలను శనివారం ప్రారంభించారు. క్రీడల వల్ల విద్యార్థుల మధ్య స్నేహభావం పెరుగుతుందన్నారు. కేయూ క్రీడా విభాగం సంచాలకుడు వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు వేళల్లో మార్పు

ఖమ్మం మామిళ్లగూడెం, న్యూస్‌టుడే: ఖమ్మం రైల్వేస్టేషన్ మీదుగా వెళ్లే సింహపురి ఎక్స్‌ప్రెస్ రైలు(సికింద్రాబాద్-గూడూరు) వేళల్లో దక్షిణ మధ్య రైల్వే అధికారులు మార్పులు చేసినట్లు ఖమ్మం రైల్వే చీఫ్ కమర్షియల్ ఇన్‌స్పెక్టర్ ఎండీ.జాఫర్ శనివారం తెలిపారు. ఈనెల 19వ తేదీ నుంచి వేళలు మారుతాయని, ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించి రాకపోకలు సాగించాలని సూచించారు.

మారిన వేళలు ఇలా..

రైల్వేస్టేషన్	మారిన సమయం
ఖమ్మం	01:39
కొండపల్లి	03:25
విజయవాడ	03:35

ప్రాణం తీసిన చేపల వేట

వేంసూరు: అమ్మపాలెంలో చేపల వేటకు వెళ్లిన పుచ్చా వెంకటేశ్వరరావు(34) చెరువులో మునిగి మృతి చెందిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈయన అమ్మపాలెం పెద్ద చెరువులో చేపల వేటకు వెళ్లి ఈతరాక శుక్రవారం చెరువులో మునిగిపోయాడు. ఇళ్లకు వెళ్లాక వెంకటేశ్వరరావు రాలేదని గుర్తించిన సహచరులు చెరువులో మునిగిపోయి ఉంటాడని భావించి శనివారం పోలీసులకు సమాచారం అందించారు. సాయంత్రం మృతదేహాన్ని వెలికితీశారు. ఎస్సై వీరప్రసాద్ కేసు నమోదు చేశారు.

వరద ఝురి.. మట్టిదారి!


మున్నేరు వరదల సమయంలో ప్రకాశ్‌నగర్ వంతెన (పాత చిత్రం)


వంతెన కింద రాకపోకలు సాగిస్తున్న వాహనాలు

సెప్టెంబర్ 1న భారీ వర్షాలు, వరదల ధాటికి ఖమ్మం నగరంలోని ప్రకాశ్‌నగర్ వంతెన మరమ్మతులకు గురైంది. వంతెన మీదుగా వాహన రాకపోకలను అధికారులు నిలిపేసి గోడలు నిర్మించారు. వంతెన కింద సిమెంటు పైపులు అమర్చి బండరాళ్లు వేసి మట్టి రోడ్డు ఏర్పాటు చేశారు. దీని మీదుగా ప్రస్తుతం వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.

– ఈనాడు, ఖమ్మం

టిప్పర్ మరమ్మతు ఖర్చులు చెల్లించండి

ఖమ్మం న్యాయవిభాగం, న్యూస్‌టుడే: ప్రమాదంలో దెబ్బతిన్న టిప్పర్ వాహనానికి మరమ్మతు ఖర్చులు రూ.1,37,000 చెల్లించాలని బీమా కంపెనీని ఆదేశిస్తూ ఖమ్మం జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ తీర్పు చెప్పింది. కేసు వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన కిషోర్ తన టిప్పర్‌ను ఓ లిమిటెడ్ కంపెనీలో అద్దెకు నడిపిస్తున్నారు. 2023 సెప్టెంబరు 27న అది ప్రమాదానికి గురైంది. దాని మరమ్మతు ఖర్చులు చెల్లించాలని చోళా బీమా కంపెనీని ఆశ్రయించడంతో వారు పట్టించుకోలేదు. జిల్లా వినియోగదారుల కమిషన్‌లో కేసు దాఖలు చేయగా ఆ వాహనం నడిపిన డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగింది కాబట్టి క్లెయిమ్‌ను తిరస్కరించామని బీమా కంపెనీ వాదించింది. ఇరుపక్షాల వాదనలు విన్న ఛైర్‌పర్సన్ వి.లలిత, సభ్యురాలు ఎ.మాధవీలత బీమా కంపెనీ సేవా లోపాన్ని నిర్ధారించారు. మరమ్మతు ఖర్చులు రూ.1,37,000 లతోపాటు ఫిర్యాదుదారు మనోవేదన చెందినందుకు రూ.10 వేలు, కేసు ఖర్చుల కింద రూ.10 వేలు చెల్లించాలని ఆదేశించారు.

150 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

కూసుమంచి, న్యూస్‌టుడే: మల్లేపల్లిలో శనివారం తెల్లవారుజామున అక్రమంగా రవాణా చేస్తున్న 150 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పోలీసులు పట్టుకున్నారు. అందిన సమాచారం మేరకు ఖమ్మం టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఈ దాడులు నిర్వహించారు. ఒక లారీ, ఒక వ్యానులో ఎగుమతి చేస్తుండగా పట్టుకొని పోలీసు ఠాణాకు తరలించారు. బియ్యంతో పాటు వాహనాలను కూసుమంచి పోలీసులకు అప్పగించారు. పట్టుకున్న బియ్యం నిర్ధారణ కోసం పౌర సరఫరాలశాఖ అధికారులకు సమాచారం ఇచ్చామని, అధికారుల నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేస్తామని ఎస్ఐ నాగరాజు తెలిపారు.

చికెన్ ధరలు
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -130 రిటైల్ ధర 152 చికెన్ విత్ స్కిన్ - 220, చికెన్ స్కిన్‌లెస్ - 251.

పురుగు మందు తాగి అటవీ సెక్షన్ అధికారి ఆత్మహత్య


లకావత్ ముకుంద

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: పురుగుమందు తాగి అటవీ శాఖలో సెక్షన్ అధికారిగా పని చేస్తున్న వ్యక్తి బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఖమ్మం నగరంలో శనివారం రాత్రి వెలుగుచూసింది. ఖానాపురం హవేలీ పోలీసుల కథనం ప్రకారం.. ఖమ్మం నగరం శ్రీశ్రీ కూడలి సమీపంలోని ఓ బహుళ అంతస్తుల భవనంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ అటవీ శాఖ సెక్షన్ అధికారిగా పనిచేస్తున్న లకావత్ ముకుంద(50) కుటుంబం నివసిస్తోంది. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారు ఊరు వెళ్లడంతో ముకుంద ఒక్కరే ఇంట్లో ఉన్నారు. ఆయనకు ఫోన్ చేస్తే ఎత్తకపోవడంతో కుటుంబ సభ్యులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో తన నివాసంలో పరిశీలించగా చనిపోయి కనిపించారు. గుర్తు తెలియని పురుగుమందు తాగినట్లు భావిస్తున్నారు. ఆయన బలవన్మరణానికి ఇంకా కారణాలు తెలియరాలేదు. అన్నం సేవాశ్రమం నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు బృందం ఆధ్వర్యంలో ముకుంద మృతదేహాన్ని సర్వజనాసుపత్రి శవాగారానికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

భర్త మృతి.. మనోవేదనతో భార్య బలవన్మరణం

ఖమ్మం నేరవిభాగం: భర్త మృతి చెందిన మనో వేదనతో ఎలుకల మందు తాగి మహిళ బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఖమ్మం రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ కథనం ప్రకారం... తల్లాడ మండలం వెంకటాపురానికి చెందిన సాలికల రామకృష్ణ, కృష్ణవేణి(33) దంపతులు ఖమ్మం నగరంలోని బ్యాంకు కాలనీలో ఓ బహుళ అంతస్తుల భవనంలో వాచ్‌మెన్‌గా ఉంటున్నారు. ఎనిమిది నెలల కిందట రామకృష్ణ స్నానాల గదిలో జారిపడి మృతి చెందారు. వారికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. నాటి నుంచి అక్కడే ఉంటున్న కృష్ణవేణి మనోవేదనతో ఎలుకల మందు తాగింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందింది. కేసు విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

ఉరేసుకుని మహిళ...

ఖమ్మం నేరవిభాగం, న్యూస్‌టుడే: కుటుంబ కలహాలతో భర్త నుంచి విడిపోయి జీవిస్తున్న మహిళ ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన సంఘటన ఖమ్మం రెండో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ కథనం ప్రకారం... పెనుబల్లి మండలం మొండికుంటకు చెందిన మద్దినేని సరస్వతి(32)కి తల్లాడకు చెందిన నరేశ్‌తో వివాహమైంది. వీరికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ కలహాలతో రెండేళ్లుగా విడిపోయి ఏడేళ్ల కుమార్తెతో ఖమ్మం ఉపేంద్రయ్యనగర్‌లోని ఓ బహుళ అంతస్తుల భవనంలో నివాసం ఉంటోంది. బ్యూటీషియన్‌గా పని చేస్తున్న ఆమె కొన్ని రోజులుగా ముభావంగా ఉంటోందని చుట్టుపక్కలవారు తెలిపారు. ఈ క్రమంలో శనివారం ఉదయం నిద్ర లేచిన కుమార్తెకు తల్లి ఉరికి వేలాడుతూ కనిపించడంతో అమ్మమ్మకు వీడియో కాల్ చేసి రోదిస్తూ సమాచారం ఇచ్చింది. ఆపై స్టూల్ వేసుకుని తలుపు తెరచి బయటకు వచ్చిన ఆ చిన్నారి రోదిస్తూ పక్కన నివసించేవారికి చెప్పింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు, అన్నం సేవా బృందం ఆమె మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రి శవాగారానికి తరలించారు. మృతురాలి తండ్రి నరసింహారావు ఫిర్యాదు మేరకు కేసు విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

క్షణికావేశంలో యువకుడు..

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ఉరి వేసుకుని యువకుడు బలవన్మరణానికి పాల్పడిన సంఘటనపై రఘునాథపాలెం పోలీసు స్టేషన్‌లో శనివారం కేసు నమోదైంది. ఇన్‌స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ కథనం ప్రకారం... శివాయిగూడేనికి చెందిన గార్లపాటి కల్యాణ్(23) నగరంలోని ఓ ల్యాబ్‌లో పని చేస్తున్నారు. అతను ముదిగొండ మండలానికి చెందిన ఓ యువతిని ప్రేమించారు. ఈ విషయమై తల్లిదండ్రులు మందలించారు. ఈ క్రమంలో శుక్రవారం అతను ప్రేమించిన యువతితో చరవాణిలో వాదన జరిగింది. అనంతరం క్షణికావేశంలో అతను ఇంటిలో ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. కేసు విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

ఈనాడు కథనానికి స్పందన

నేలకొండపల్లి, న్యూస్‌టుడే: 'దాతలు స్పందిస్తే ఆ ఊరిలో తొలి వైద్యుడు' శీర్షికన 'ఈనాడు'లో రెండు రోజుల క్రితం ప్రచురితమైన కథనానికి దాతల నుంచి స్పందన లభిస్తోంది. ఎంబీబీఎస్ సీటు సాధించిన నేలకొండపల్లి మండలం సుర్దేపల్లికి చెందిన శ్రీపతి ఆర్థిక పరిస్థితిపై ఆరా తీసి తోచిన సాయం అందిస్తున్నారు. శనివారం ఆంధ్రజ్యోతి మిక్కిలినేని రూ.20 వేలు, సీవీ కామేశ్వర్‌రావు రూ.20 వేలు, వాసిరెడ్డి హెల్త్‌కేర్ ఫౌండేషన్ రూ.5 వేలు, జెట్టి మాధురి రూ.2 వేలు, డి.లోకనాథ్‌రెడ్డి రూ.2251ను విద్యార్థి శ్రీపతి ఖాతాకు జమచేశారు. మొత్తంగా రూ.50 వేలు శనివారం అందాయి. స్పందించిన దాతలకు, 'ఈనాడు'కు విద్యార్థి శ్రీపతి ధన్యవాదాలు తెలిపారు. తన చదువుల కోసం అయ్యే ఖర్చు, తన ఆర్థిక పరిస్థితి దృష్ట్యా మరింత చేయూత కోసం వేచిచూస్తున్నారు.

బౌద్ధ స్తూపాన్ని సందర్శించిన బైరి నరేశ్

నేలకొండపల్లి, న్యూస్‌టుడే: నేలకొండపల్లి బౌద్ధ మహాస్తూపాన్ని నాస్తికవాది బైరి నరేశ్ శనివారం సందర్శించారు. తన జ్ఞాపకశక్తి ప్రదర్శనతో 50 అవార్డులు పొందిన కొత్తకొత్తూరుకు చెందిన గుగ్గిళ్ల దివ్యమూర్తికి నేలకొండపల్లిలో హ్యూమానిటీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న నరేశ్‌ను ఎలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయొద్దని పోలీసులు సూచించినట్లు తెలిసింది. దీంతో కార్యక్రమంలో పాల్గొని తిరిగి వెళ్లారు.

21న ఐటీఐ అప్రెంటిస్‌షిప్ మేళా!

ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ఐటీఐ అన్ని ట్రేడుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈనెల 21న ఉదయం 10 గంటలకు ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఐటీఐలో అప్రెంటిస్‌షిప్ మేళా నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్, కన్వీనర్ ఎ.శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలో హైదరాబాద్ నుంచి బహుళజాతి కంపెనీలు, జిల్లాలోని స్థానిక కంపెనీలు పాల్గొంటున్నాయి. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత వెబ్‌సైట్‌లో తమ పేర్లు నమోదు చేసుకుని అప్రెంటిస్‌షిప్ రిజిస్ట్రేషన్ కాపీ, పదో తరగతి మెమో, ఐటీఐ మెమో, కుల ధ్రువీకరణ పత్రం, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు తీసుకుని హాజరు కావాలని కోరారు. ఇతర వివరాలకు కళాశాలలో సంప్రదించాలని సూచించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

ఖమ్మం గ్రామీణం, న్యూస్‌టుడే: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందిన ఘటనపై శనివారం కేసు నమోదైంది. మహబూబాబాద్ జిల్లా డోర్నకల్లు మండలం యన్నారం గ్రామ శివారు రాంతండా గ్రామానికి చెందిన భూక్య రవి (40) ఈ నెల 11న తన బైక్‌పై ఖమ్మం గ్రామీణ మండలం మంగళగూడెం బయలుదేరాడు. మంగళగూడెం సమీపంలో వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న గుంతలో పడి తీవ్ర గాయాలపాలయ్యాడు. వరంగల్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతిచెందాడు. మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ రాజు తెలిపారు.

కారు ఢీకొని ద్విచక్ర వాహనదారుడి కన్నుమూత

రఘునాథపాలెం, న్యూస్‌టుడే: ఇంటి నుంచి బయటకు వచ్చిన రెండు నిమిషాలకే ఓ వ్యక్తి ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటన ఖమ్మం-ఇల్లెందు ప్రధాన రహదారిలో రఘునాథపాలెం మండలం బూడిదంపాడు వద్ద శనివారం ఉదయం జరిగింది. ఇన్‌స్పెక్టర్ ఉస్మాన్ షరీఫ్ కథనం ప్రకారం... బూడిదంపాడుకు చెందిన కేలోతు రామారావు(44) వ్యవసాయం చేస్తూ బ్యాటరీల మరమ్మతులు, వ్యాపారం నిర్వహిస్తున్నారు. శనివారం ఉదయం హైదరాబాద్ వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై ఇంటి నుంచి ఖమ్మం బయలుదేరారు. ఇంటి నుంచి బయటకు వచ్చి గ్రామం దాటకముందే ఎదురుగా వస్తున్న కారు ఢీకొని తీవ్రంగా గాయపడ్డారు. ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఇంటి నుంచి వెళ్లిన వ్యక్తి రెండు నిమిషాల్లోనే మృతి చెందడంతో రామారావు కుటుంబంలో విషాదం నెలకొంది. రామారావుకు భార్య, కుమారుడు, కుమార్తె, తల్లిదండ్రులు ఉన్నారు. కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు ఇన్‌స్పెక్టర్ వివరించారు.

EENADU Classifieds

AUTO

VEHICLES FOR SALE

Tippers for Sale. 2015 & 2018 & 2023 also. RMC Plant, 3 Transit Mixers. Call/ WhatsApp: 8008344544.

BUSINESS SERVICES

FOR SALE

కిర్లోస్కర్ ఇండస్ట్రీస్ మోటార్ కాపర్ 740 RPM Trill రన్ మాత్రమే & ఇతర ఎలక్ట్రికల్ L యాంగ్యులర్ & యాంగ్యులర్ ట్రస్సులు & 8 టన్నుల GI 3 MM షీట్స్ అమ్మకం. రాజమండ్రి. ✆ 98668 21930 / 94914 55527.

EDUCATION

DISTANCE EDUCATION

రెగ్యులర్ & డిస్టెన్స్ గైడెన్స్: డిగ్రీ, PG, B.Tech, డిప్లొమా, D & B- ఫార్మసీ, D.Ed, B.Ed, B.P.Ed, MBA, MCA, B.Sc(Agri), B.Sc(నర్సింగ్), GNM. Ph: 8866977112, 339

FINANCIAL SERVICES

TVS క్రెడిట్ సర్వీసెస్ లి.లో యూజ్డ్ కార్స్, రిఫైనాన్స్ & బ్యాలెన్స్ ట్రాన్స్ఫర్ లోన్స్ అతి తక్కువ వడ్డీ రేటులో ఇవ్వబడును. అతి తక్కువ డాక్యుమెంటేషన్. సెల్: 91001 11717, 91009 88506.

ప్రకటన చిన్నదైనా స్పందన అతి వేగం ఈనాడు క్లాసిఫైడ్స్

ప్రకటన చిన్నదైన స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ B/W రూ. 435/- మాత్రమే (GST అదనం)

PEOPLE CARE

OLD AGE HOME

రామకృష్ణ గ్రూపు (TG No-1) Hyd వృద్ధులకు, పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లను మీ ఇంటికి పంపగలము. ✆ 9160691122, 9515104450.

REAL ESTATE

గుంటూరు సిటీలో, గోరంట్ల, లాం, JKC రోడ్ ఇన్నర్‌రోడ్, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కాజ, మంగళగిరి, తాడికొండ, రాజధానిలోని, ప్లాట్లు అమ్మదలచినవారు సంప్రదించండి. ✆ 93999 55545.

ఖమ్మం సిటీ దగ్గరలో 7-8 KMS దూరంలో గజం Rs. 4000-6000 వరకు ప్లాట్స్ కలవు. మరియు 40 లు నుంచి 60 లు వరకు హౌసెస్ కలవు. సం॥ 8790524514.

FOR SALE
★ పల్లిపాడు నుండి లాలాపురంకు పోయే దారిలో 60 Ft రోడ్‌కు ఆనుకొని 8 ఎకరముల స్థలంలో నెలకు 2 కోట్ల టర్నోవర్ గల న్యూకాన్ లైట్ వెయిట్ (Light Weight) బ్రిక్స్ ఫ్యాక్టరీ మంచి రన్నింగ్ కండీషన్‌లో గలది ఏకమొత్తంగా అమ్మకమునకు కలదు.
★ వైరా నుండి తల్లాడ పోయే మార్గంలో వైరాలో కృషి విజ్ఞాన కేంద్రం దగ్గరలో Highway Facing 1 ఎకరం North Facing ఉన్నది. (92x470) కొలతలతో అమ్మకమునకు కలదు.
★ ఖమ్మం జడ్పీ సెంటర్‌లో మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 150 గజముల కమర్షియల్ Open Place పాత ఇంటి నెంబర్ కలది అమ్మకమునకు కలదు. ధర కోటి ముప్పయి ఐదు లక్షలు.
★ వైరా రోడ్ హైవేకు క్షేత్ర వెంచర్ స్టార్టింగ్ 55x100 North Facing 605 గజాలు హైవేకు ఆనుకొని ఉన్నది అమ్మకమునకు కలదు.
★ ధంసలాపురం దాటిన తర్వాత రామక్రిష్ణాపురం మెయిన్‌రోడ్‌కు ఆనుకొని 20 కుంటలు అమ్మకానికి కలదు.
Direct Parties Only Contact 9052040909, 7569703146

FLAT FOR SALE

ఖమ్మం, రాపర్తినగర్‌లో East 3 BHK 1672 SFT, West 2 BHK 1332 SFT గల గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న అపార్ట్‌మెంట్లు అమ్మకానికి కలవు. సెల్: 9490144185.

ఖమ్మం మామిళ్లగూడెంలో నిర్మాణంలో ఉన్న TG Rera Registered 2 BHK అపార్ట్‌మెంట్స్, East 1233, West 1375, East 2466 SFT 3 BHK 5th Floor అమ్మకానికి కలవు. Cell: 9494863853.

మమత హాస్పిటల్ నుంచి గొల్లగూడెం పోయే రూట్ అపార్ట్‌మెంట్లో ప్లాటు తూర్పు ఫేసింగ్ 1416 ఎస్.ఎఫ్.టి. ఉడ్వర్క్స్, గ్రిల్స్, కార్ పార్కింగ్ అన్ని వసతులతో 63 లక్షలకే లభించును మాట్లాడుకోవచ్చు. 9885724050.

FLATS FOR SALE
పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారి ఇంటికి వెళ్ళే దారిలో హైవే నుండి అతి దగ్గరలో కొత్తగా నిర్మించిన 2,000 Sft. కలిగిన East Facing మరియు 1,750 Sft. North Facing ఫ్లోర్‌కు 2 చొప్పున నిర్మించిన Luxury Top Class అపార్ట్‌మెంట్‌లో ఫ్లాట్స్ గృహప్రవేశానికి సిద్ధంగా కలిగినవి అమ్మకమునకు కలవు.
Contact: 9052040909

HOUSE FOR SALE

రాపర్తినగర్ 2 HP పెట్రోల్ బంక్ వెనకాల 32x56.3=200 చ॥గు॥ G+1 తూర్పు న్యూ డీలక్స్ ఇల్లు with Lift Provision Total గా పుల్ Teak wood అమ్మకానికి కలదు. ధర: 1-60 cr only. 9440988031, 9440715349.

హైదరాబాద్, పెద్దఅంబర్‌పేట హైవే దగ్గరలో మైత్రి గ్రూప్ వారి కమ్యూనిటీలో MIVAN టెక్నాలజీ కన్‌స్ట్రక్షన్, 4BHK ప్రీమియం లగ్జరీ డూప్లెక్స్ 516 విల్లాస్ సేల్, 4.5 ఎ॥ లగ్జరీ పార్క్, లక్షSFT లగ్జరీ ప్రీమియం క్లబ్ హౌస్. HMDA & RERA అప్రూవ్డ్. Ph. 9666685222.

ఖమ్మం, వరంగల్ క్రాస్ రోడ్, భారత్ పెట్రోల్ బంక్ వెనకాల నార్త్ ఈస్ట్ కార్నర్ మరియు ఈస్ట్ ఫేసింగ్ 206, 194 గజాలలో నూతనంగా నిర్మించబడుతున్న ఇండ్లు అమ్మకానికి కలవు. సెల్: 6301625575.

Newly Constructed House Padamara Face 30x66 1800 SFT (Slab aria) Yellandu Road, Vidyanagar, Khammam. 80 Lakhs, Cont: 7013968055.

PLOT FOR SALE

HUDA Plot Sale @ Vanasthalipuram- Self Finance Cly N/W 173 Sq.Yds. (35x44) 40 Ft. Road (Avl G.Permission for G+2. Ph: 9849433784.

ఖమ్మం నూతన కలెక్టరేట్ సమీపంలో వైరారోడ్ వద్ద 3 రోడ్ల క్రమంలో 1200 గజాల పంచాయితీ ప్లాట్ నేరుగా యజమానితో అమ్మబడును. వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతంలో అద్భుత పెట్టుబడి. 8096614489.

అమరావతి రాజధానికి కేవలం 5KM దూరంలో CRDA LP నెంబర్‌తో అతి తక్కువ ధరలో ప్లాట్లు కలవు. Bank లోను కలదు. ✆ 8125755666.

హయత్‌నగర్, పెద్దఅంబర్‌పేట్, కోహెడ, బాటసింగారం, శ్రీ మిత్ర, గ్రీన్ సిటీలో ప్లాట్లు కొనబడును, అమ్మబడును. నో బ్రోకర్స్. Ph: 9553973999 , 6303049720

దసరా ఆఫర్: ఫ్రీ రిజిస్ట్రేషన్, హైదరాబాద్‌లో HMDA & DTCP ప్రాజెక్ట్స్ అన్ని డెవలప్‌మెంట్స్, లోన్స్‌తో విజయవాడ, సాగర్, శ్రీశైలం హైవేలలో ప్లాట్లు. Ph: 9154102338

ఖమ్మం శ్రీరామ్‌హిల్స్ పక్కన శ్రీబృందావనం కాలనీలో LRS ఉన్న 240 చ.గ. (36X60) పడమర స్థలం అమ్మబడును. చ.గ. 24000. ఫోన్: 6302163269.

ఖమ్మం, వరంగల్ X రోడ్, నందనవనం వెంచర్‌లో గజం 14,500/- రూ॥లతో (Negotiable) 200 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సెల్: 9000504784.

ఖమ్మం, వరంగల్ X రోడ్, వెంపటి నగర్, ఇండియన్ ఆయిల్ బంక్ ప్రక్కన, మెయిన్ రోడ్డుకు 200 మీటర్ల దగ్గరలో గజం 18,000/- రూ॥లతో (Negotiable) 307 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సెల్: 9000504784.

ఖమ్మం, మారెమ్మతల్లి గుడిరోడ్, సాయి ఆదిత్య టౌన్‌షిప్‌లో గజం 14,500/- రూ॥లతో (Negotiable) 200 గజాల ప్లాట్ అమ్మకానికి కలదు. సెల్: 9000504784.

ఇండోఖతార్ దారి ధర్మస్థలి ఫేజ్-I తనికెళ్ళ కలెక్టరేట్‌కు దగ్గరలో తక్షణం ఇంటి నిర్మాణానికి అనువైన తూర్పు ఫేస్ 222 గజాల ప్లాట్ అమ్మకమునకు కలదు. సెల్: 9121369769.

ఖమ్మం, వైరారోడ్ Opp. మహేంద్ర షోరూమ్ 2వ గేటు, 242 గజాలు, తూర్పు, పడమర రోడ్లు, గజం 38 వేలు. సెల్: 9951820091.

హైదరాబాద్ to విజయవాడ హైవేలో సూర్యాపేటకి 12 KM దూరంలో వెంచర్ ప్లాట్స్ అమ్మకానికి కలవు. లిమిటెడ్‌గా మాత్రమే కలవు. గజం 7,000/-. Cont: 7702015232, 9640502060.

ఖమ్మం జిల్లా, టి.ఎన్.జి.ఓ. కాలనీ, వరంగల్ రోడ్డున ఉన్న ప్లాట్లు యందు 81 నంబరు కలిగిన పడమర ముఖము గల 175 చ॥గ॥ స్థలం అమ్మబడును. సెల్: 9908312020.

COMMERCIAL
Vijayawada Highway Facing Commercial Plots 3000 Sq.yds Near Kamineni Hospital, Narkatpally Town. Suitable for Hotels, Petrol Pumps & Future investment.
9618918917 / 9110575797

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న, లేదా చేసుకుంటున్న, క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

COMMERCIAL SPACE FOR SALE

Commercial Plots with compound wall for sale at Vijayawada NH 65 at Paritala and very close to ORR, contact: 9666857374

LEASE/ RENT

ఖమ్మం వైరా రోడ్డు (రోటరీనగర్) మెయిన్ రోడ్డులో గల శ్రీ శ్రీనివాస కళ్యాణ మండపము లీజుకు/ అద్దెకు ఇవ్వబడును. 1st ఫ్లోర్: 4,500, 2nd ఫ్లోర్: 4,500 కలిపి 9000 SFT (Schools, Colleges also welcome) Contact: 9848326074, 9703009444.

ఖమ్మం శ్రీరామ్‌హిల్స్ దగ్గర ధంసలాపురం బ్రిడ్జి సమీప కూడలిలో 1) 6000 (100x60) చ॥అ॥ల షెడ్డు (30 అ॥ ఎత్తు), 2) 3150 (63x50) చ॥అ॥ల షెడ్డు (20 అ॥ ఎత్తు), 3) 5476 (74x74) చ॥అ॥ల షెడ్డు (24 అ॥ ఎత్తు), 4) 1400 (100x14) చ॥అ॥ల షెడ్డు (11 అ॥ ఎత్తు), 5) 1400 (100x14) చ॥అ॥ల షెడ్డు (11 అ॥ ఎత్తు) కలిగినవి పుష్కలంగా నీరు, విద్యుత్, 2000 చ॥అ॥ల వైశాల్యము కలిగిన విశాలమైన పార్కింగ్ సౌకర్యముతో ఏకమొత్తంగా కానీ విడివిడిగా కానీ వివిధ గోడౌన్స్‌కు, చిన్న తరహా పరిశ్రమలకు, కార్పొరేట్ లేదా కార్పొరేటేతర సంస్థలకు అనువైనవి అద్దెకు లేదా లీజు ఇవ్వబడును. వివరాలకు: 9848213691.

కావలెను: ఖమ్మం చుట్టుప్రక్కల 3-5 KM లోపు, తూర్పు/ పడమర దిక్కులు, రోడ్ వైపు (50 ft) కమర్షియల్ కొరకు స్థలం కావలెను. సంప్రదించండి: సతీష్, 7382462044.

PROPERTY FOR SALE

Industrial Property for Sale at IDA, Khammam 1050 Sq.Mts Land Including Shed, Office Room, Store Room, Workers Shed, Power 35HP. Cont: 7036245522.

TO LET

ఖమ్మం వైరారోడ్డు శ్రీశ్రీ సర్కిల్‌కు 100 గజాల దూరంలో క్రింద పార్కింగ్, పైన 4 అంతస్థులు మొత్తం 8 ఫ్లాట్స్ అన్ని 3 BHK గలవి, ఒక్కొక్కటి 1400 SFT & లిఫ్ట్ సౌకర్యంతో ఏకమొత్తంగా గానీ, విడివిడిగా గానీ అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 9573047619.

ఖమ్మం శ్రీనగర్‌కాలనీలో రోడ్-6 మెయిన్‌రోడ్డు ఫేసింగ్ 3 బెడ్‌రూమ్స్ పోర్షన్ 1500 Sft కమర్షియల్ ఫ్యామిలీకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 7382664450.

COMMERCIAL

ఖమ్మం కవిరాజ్‌నగర్ తెలంగాణ ఏజెన్సీపైన 1500 Sft హాల్ 2 ఫ్లోర్స్ కమర్షియల్, ఆఫీసులకు అద్దెకు ఇవ్వబడును. సంప్ర: 7382664450.

JOBS

Labour required for stalls work training provide with stay & food salary 12k, salary will increase after training. Ph:7013215571

Urgent requirement for Sales Manager - Exp: 5 Years and Executives - Exp: 2 Years in Marketing and Sales to promote Educational products and services to schools. (preferably education). Location: Karimnagar, Nizamabad, warangal, Khammam and Hyderabad. Ph: 9177244424/ 9502842233 hr@scolaire.in

Req. Field Verification Executives, Freshers & Exp. Q: Inter/ Graduate 2 Wheeler & DL must, Vacancy in Hyd & Telangana all Areas. 7207301666, 7013669384, 8688958598.

US లో నానీగా వర్క్ చేయుటకు US Visa కలిగి, వెంటనే బయలుదేరుటకు సిద్ధముగా ఉన్న 55 సం॥ లోపు ఆడవారు కావలెను. ✆ 90308 24898.

హీరో షోరూమ్, ఖమ్మం నందు పనిచేయుటకు మేనేజర్ కావలెను. అః ఏదైనా డిగ్రీ/ బి.టెక్/ MBA, కంప్యూటర్ పరిజ్ఞానం తప్పనిసరి. ఆకర్షణీయమైన జీతం మరియు ఇన్సెంటివ్స్. ఇంటర్వ్యూ: దిః 21-10-2024 ఉ॥ 10 గం॥ల నుంచి, స్థలం: శ్రీశ్రీ హీరో షోరూం, రాపర్తినగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జి ప్రక్కన, బైపాస్‌రోడ్, ఖమ్మం. సం॥ 9949911636.

రామకృష్ణ ఓల్డేజ్‌హోం Hyd, VJA బ్రాంచిల కొరకు 10th ఆపైన చదివిన 20-50 సం॥ల స్త్రీ/పు టెలికాలర్స్, కస్టమర్ కేర్ సూపర్‌వైజర్లు, అడ్మిన్లు, మేనేజర్లు, అకౌంటెంట్లు, బైక్ మెకానిక్‌లు కావలెను. భో+వ+ మంచి జీతం. 9441381122, 9440841122.

ఖమ్మం నగరంలో ప్రముఖ కంపెనీ నందు పనిచేయుటకు డిగ్రీ+కంప్యూటర్ అనుభవం ఉన్నM/F వారు కావలెను. Cell: 8121388055, 6304925737.

శ్రీనివాస హోమ్‌కేర్‌లో పెద్దవారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పురుషులు/ నర్సులు కావలెను. జీతం: 20,000/- నుండి 25,000/- వరకు ఇవ్వబడును. Hyd. లో. ✆ 6301330889, 6300799407.

WANTED Peadiatric ICU Sister, Salary 16 to 20k. Contact: 9908128626.

Wanted Trainer for Khammam Location with Maths Background Willing to Travel and Sales Executive for Suryapet Location for Viswam School Labs 18+Years leading Edutech Company. Freshers/ Experienced can apply. Any Graduation, Two Wheeler is must. Interested Call ✆ 9160023498.

ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో జిల్లా వ్యాప్తంగా కావలెను. టెలికాలర్స్, జీతం: 20వేలు, మార్కెటింగ్ మేనేజర్స్, జీతం: 40వేలు. సంప్ర: 7997492359, 9493157898.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీః 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥ Hyd. ✆ 7995984445.

దుర్గ శ్రీనివాస హోంకేర్ సర్వీస్ TS & AP మంచానున్న వృద్ధులు, పేషెంట్లను బేబీకేర్ ఇంటి/వంట పనులు చేయుటకు స్త్రీ/పు కావలెను. భోజనం+ వసతి ఫ్రీ. ✆ 9032356177, 9492623246.

నూతన Tata Life కొత్తగూడెంకి అడ్వైజర్లు/లీడర్లు కావాలి. కమిషన్ బేస్. ఉద్యోగులు, చిట్‌ఫండ్, రియల్ ఎస్టేట్, మార్కెటింగ్ వారు మాత్రమే సంప్ర. ఫుల్ టైం/పార్ట్ టైం 9032224561.

ఖమ్మం, ఇల్లెందు 'X' రోడ్, సమత నర్సింగ్ హోమ్ హాస్పిటల్ నందు పనిచేయుటకు నర్సింగ్ స్టాఫ్ కావలెను. సంప్ర: (9AM to 5PM), Cell: 6309889361.

ఫీల్డ్ సర్వీస్ టెక్నీషియన్ (డీజిల్ మెకానిక్) for Ashok Leyland జనరేటర్స్ అర్హత: డిప్లొమా/ ఐటిఐ/ బీటెక్ మెకానికల్. జెనెసిస్ పవరోనిక్స్ ఇండియా ప్రై.లి. ఫోన్: 9502186543, 9391008543

TATA AIA పనిచేయడానికి జీరో ఇన్వెస్ట్‌మెంట్‌తో ఎటువంటి పెట్టుబడి లేకుండా అడ్వైజర్ మరియు లీడర్లు కావాలి. కమిషన్ బేస్. ఉద్యోగులు, చిట్‌ఫండ్, రియల్ ఎస్టేట్, మార్కెటింగ్ వారు సంప్రదించండి. P/F 8790031698.

ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్‌లో కంప్యూటర్ ఆపరేటర్స్, ల్యాబ్ టెక్నీషియన్, పేషంట్ కేర్, రికార్డు అసిస్టెంట్ కావలెను. Ph: 6309642649, 7396247557.

ఓల్డ్‌ఏజ్ హోమ్‌లో పనిచేయుటకు స్త్రీలు ఆయాలు, వంటమనిషి 24 గ. హోమ్‌లో ఉండి పనిచేయుటకు కావలెను. కొత్తపేట్, Hyd. 9177778621.

ఖమ్మంలోని ప్రముఖ మహిళా అడ్వకేట్ గారి వద్ద కంప్యూటర్ నాలెడ్జ్ కలిగిన అభ్యర్థిని (F) కావలెను. సం॥ 9849121720.

RPS76 మార్కెటింగ్ చేయుటకు మండల మరియు గ్రామాల వారీగా అభ్యర్థులు కావలెను. నెలకు Rs. 10,000 నుండి 20,000/- జీతం ఇవ్వబడును. సం॥ 9912342452.

FACULTY/ TEACHERS

Urgently required to teach all subjects at Brainy Stars School at sahakaranager, Khammam call 9640372245

TOURS AND TRAVELS

9 రోజుల కుంభమేళ యాత్ర ప్రయాగలో స్నానం, & గయా, కాశీ, నైమిశారణ్యం, అయోధ్య 24-1-2025న రైలులో ప్రారంభం అన్ని సదుపాయలతో రూ. 18945/- R.V. రమణ, శ్రేయతిరాజ్ ట్రావెల్స్ సర్వీస్ వైజాగ్. (M) 7036937714.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 8008510764
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9652211356

(c) eenadu